ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



భద్రాద్రి కొత్తగూడెం

16

ఆదివారం 7 జనవరి 2018

శనివారం గరిష్ఠ ఉష్ణోగ్రత 30 । కనిష్ఠం 14

చారిత్రక వైభవం

చంద్రుగొండ కనగిరి గుట్టల్లో రాతిపై చెక్కిన కాకతీయుల కాలం నాటి శిల్పం



- ఇరు జిల్లాల్లో అంతులేని పురాతన కట్టడాలు
- నాటి కాకతీయుల ఘనతను చాటిచెప్పే సజీవ సాక్ష్యాలు ఎన్నో..
- ఆలనాపాలనా లేక శిథిలమవుతున్న చరిత్ర
- అధికారులు పట్టించుకుంటేనే పదిలం

సండే స్పెషల్

ప్రకృతి సోయగాలు. పచ్చని అడవులు.. ఆకాశాన్ని తాకే కొండలు.. అపురూపమైన పురాతన కట్టడాలు.. రాతిని శిలగా మలచిన కళావైభవం. అచ్చెరువొందించే నిర్మాణ కౌషలం. ఇలా చెప్పుకుంటూ పోతే కాకతీయుల పాలన నాటి ఘనతకు దర్పణంగా నిలిచే సజీవ సాక్ష్యాలు ఎన్నెన్నో.. ఇరు జిల్లాలో అంతులేని చారిత్రక సంపద ఉంది. ఆలనాపాలనా లేక కనుమరుగవుతోంది. చరిత్ర కాలగర్భంలో కలిసిపోతుంది. అధికారులు పట్టించుకుంటే పదిలంగా నిలబడుతుంది. భావితరాలకు నాటి ఘన వైభవం తెలుస్తుంది.

- చంద్రుగొండ/కూసుమంచి/భద్రాచలం

సెంటర్‌స్ప్రెడ్‌లో



నాటి చరిత్రకు ఆనవాళ్లు ఈ గుహలు

ఆంధ్రజ్యోతి ABN

ముత్యాల ముగ్గుల పోటీలు నేడు



పాల్వంచ, ఖమ్మం కేంద్రాల్లో నిర్వహణ

ఉదయం తొమ్మిది గంటల నుంచి..

7

మిషన్ భగీరథ దేశానికే ఆదర్శం

- సీఎం కేసీఆర్ నమ్మకాన్ని నిలబెడదాం
- ఉగాది కల్లా అన్ని గ్రామాలకూ తాగునీరు
- ఆర్‌అండ్‌బీ మంత్రి తుమ్మల
- సీఎంవో ప్రత్యేక కార్యదర్శి స్మితాసబర్వాల్, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డితో కలిసి పనుల పరిశీలన

14



కాంట్రాక్టర్లకు సూచనలిస్తున్న మంత్రి తుమ్మల, ప్రశాంత్‌రెడ్డి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి

'రాష్ట్ర ప్రభుత్వం మిషన్‌భగీరథ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. దేశానికే ఆదర్శంగా నిలపాలని భావిస్తోంది. గడువు లోగా పనులు పూర్తిచేసి సీఎం కేసీఆర్ నమ్మకాన్ని నిలబెట్టాలని' ఆర్‌అండ్‌బీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం అశ్వాపురం మండలంలో సీఎంవో ప్రత్యేక కార్యదర్శి స్మితాసబర్వాల్, మిషన్ భగీరథ వైస్‌చైర్మన్ ప్రశాంత్‌రెడ్డితో కలిసి రథం గుట్ట వద్ద చేపడుతున్న మిషన్‌భగీదథ పనులు పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమీక్షలో పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కాంట్రాక్టర్లను హెచ్చరించారు.

-ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం/అశ్వాపురం

మావోయిస్టుల గుప్పిట్లో దండకారణ్యం



సీఆర్‌పీఎఫ్ జవాన్ గస్తీ(ఫైల్)

- సరిహద్దుల్లో 18రోజులుగా నిలిచిన రోడ్డు పనులు
- కిష్టారంలో ఐఈడీలు అమర్చారని అనుమానాలు
- భయం గుప్పిట్లో ఆదివాసీలు

6

ఫిట్టా.. అన్‌ఫిట్టా?

- సందిగ్ధంలో సింగరేణి కార్మికులు
- వేతనం లేక అల్లాడుతున్న చీకటి సూర్యులు
- మెడికల్ బోర్డు ఏర్పాటులో నిర్లక్ష్యం
- పదినెలలైనా తేల్చని యాజమాన్యం

12



తాళం వేయడంతో ఇంటి ఎదుట నిర్వేదంలో తల్లిదండ్రులు, సోదరి

తల్లిదండ్రులను గెంటేశాడు

- వీలునామా అమలు చేయడం లేదని అక్కసు
- పెద్దమనుషులు మాట్లాడేందుకు పిలిచినా.. కనికరం చూపని కొడుకు
- పోలీస్‌స్టేషన్‌లో వృద్ధదంపతుల ఫిర్యాదు

నవమాసాలు మోసిందని తల్లిపై కనికరం చూపలేదు. వృద్ధుడైన తండ్రిపై ఆప్యాయత ప్రదర్శించలేదు. భూమి వీలునామా అమలు చేయడం లేదని అక్కసు పెంచుకున్నాడు. ఇంట్లో నుంచి గెంటేశాడు. తాళం వేసుకుని బయటకు వెళ్లాడు. మాట్లాడేందుకు పెద్ద మనుషులు పిలిచినా ఖాతరు చేయలేదు. గత్యంతరం లేక ఆ తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. ఎస్ఐకి ఫిర్యాదు చేశారు. ఇంత జరిగినా తన కొడుకును ఏమీ అనొద్దని ఆయనను వేడుకోవడం గమనార్హం.

-దమ్మపేట

6

● అశ్వారావుపేట రూరల్/టౌన్

తల్లిదండ్రులకు తోడుగా వ్యవసాయ మార్కెట్‌లో కూలికి వెళ్లేవాడతను. గింజలు కాటా వేస్తే రోజుకు రూ.10వ రకు వచ్చేవి. రెండేళ్ల పాటు లారీ క్లీనర్‌గా పనిచేశాడు. ఖాకీ చొక్కా ధరించాలనే పట్టుదలతో ముందుకు సాగాడు. లక్ష్యాన్ని చేరుకోవ డానికి పేదరికం ఏమాత్రం అడ్డుకాలేదు. అంచెలంచెలుగా ఎదిగి అనుకున్న స్థాయికి చేరుకున్నాడు. అతడే అశ్వారావుపేటకు చెందిన అగ్నిమాపకశాఖ అధికారి దేవనంది శ్రీనివాస్. పేదైనా.. పట్టుదలలో గట్టివాడైన ఈ యువకెరటం గురించి ప్రత్యేక కథనం..



పెట్రోల్ బంకులో సూచనలు ఇస్తున్న శ్రీనివాస్

దినసరి కూలీ నుంచి అగ్నిమాపకశాఖ అధికారిగా..
పేద కుటుంబమైనా ఉన్నత ఆశయాలు
లారీ క్లీనర్‌గా, హోంగార్డుగా విధులు..
ఉన్నతాధికారుల నుంచి ఎన్నో అవార్డులు అందుకున్న 'పేట' ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్

పట్టుదలే పెట్టుబడి

దేవనంది శ్రీనివాస్‌ది కరీంనగర్ జిల్లా పెద్దపల్లి(ప్రస్తుతం జిల్లా కేంద్రం) గ్రామం. తల్లిదండ్రులు రాజేశ్వరి, ధర్మయ్య.. ముగ్గురు అక్కలు, ముగ్గురు చెల్లెళ్లు, మరో తమ్ముడు ఇలా ఎనిమిది మంది సంతానం. శ్రీనివాస్‌ది కడుపేద కుటుంబం. ఒకపూట తింటే మరోపూట పస్తులే. తల్లిదండ్రులు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచేసేవారు. వారితో పాటే శ్రీనివాస్ గింజలు కాంటా వేసే వద్ద పనిచేసేవారు. జీవనం కోసం చెమటోడుస్తూనే పుస్తకాలను ఓ పట్టు పట్టారు. సంతానం ఎక్కువగా ఉండటంతో అందరూ శ్రమిస్తేగాని కుటుంబం గడిచేది కాదు.

లారీ క్లీనర్ నుంచి ఫైర్ ఆఫీసర్‌గా

వ్యవసాయ మార్కెట్‌లో రోజువారి కూలీగా పనిచేస్తూనే శ్రీనివాస్ ఇంటర్ వరకు విద్యను పూర్తి చేశారు. పదో తరగతి అనంతరం రెండేళ్లపాటు లారీ క్లీనర్‌గా పనిచేశారు. తండ్రి ధర్మయ్యకు కొడుకులు సర్కారు కొలువు చేయాలనేది కోరికగా ఉండేది. కనీసం బంట్రోతు ఉద్యోగమైనా చేయాలని కొడుకులకు చెప్పేవాడు. దీనికి తోడు ఖాకీ చొక్కాను ధరించాలనేది లక్ష్యం. దానిలో భాగంగానే 1989లో హోంగార్డుగా పెద్దపల్లి పోలీస్‌స్టేషన్‌లో చేరారు. నాలుగేళ్ల పాటు అనేక ఇబ్బందులను ఎదుర్కోంటూ హోంగార్డుగా పనిచేశారు. హోంగార్డుగా పనిచేస్తూ ఉన్నతాధికారుల జీపు డ్రైవర్‌గా విధులు నిర్వహించేవారు. ఉన్నధికారుల చేత పలుమార్లు ప్రసంశలు అందుకున్నారు. హోంగార్డుగా పనిచేస్తూనే రేషన్ దుకాణాన్ని నిర్వహించేవారు. విధుల పట్ల బాధ్యతను గుర్తించిన ఉన్నతాధికారులు 1993లో అప్పటి ఐపీఎస్ అధికారి రత్నారెడ్డి హోంగార్డు కోటాలో ఫైర్‌మన్‌గా ఎంపికచేశారు. 2000 వరకు ఫైర్‌మన్‌గా పనిచేస్తూనే వాహన డ్రైవర్‌గా ప్రమోషన్ పొందారు. జగిత్యాల, పెద్దపల్లి, మంథని, గోదావరిఖని ప్రాంతాల్లో పనిచేస్తూ 2016లో ఫైర్ ఆఫీసర్‌గా ప్రమోషన్ పొందారు.



ప్రశంసాపత్రం అందుకుంటూ..

కన్నీళ్లు వస్తుంటాయి..



ఉద్యోగం చేస్తున్న సమయంలో ఒక్కోసారి నాకుటుంబాన్ని తలచుకుంటే కన్నీళ్లే వస్తుంటాయి. ప్రసుతం తల్లి దండ్రులు ఒకస్థాయిలో ఉన్నా ఆనాటి పరిస్థితులు దుర్భరంగా ఉండేవి. ఏదైనా సాధించాలనే నాలక్ష్యం..మానాన్న కోరిక నెరవేరినందుకు ఎంతో సంతోషంగా ఉంది. కష్టపడితే యువత దేన్నైనా సాధించవచ్చు. చేసే పనిని సక్రమంగా చేయటం నాబాధ్యత. ఫైర్ అధికారిగా ప్రజలకు మరింతగా సేవలు అందిస్తా.

- డి.శ్రీనివాస్,
అగ్నిమాపకశాఖ అధికారి, అశ్వారావుపేట

శ్రీనివాస్ సేవలే పరమావధిగా పనిచేస్తున్నారు. ఎక్కడ పనిచేసినా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల ప్రశంసలందుకుంటున్నారు. నిత్యం అగ్నిప్రమాదాలపై అవగాహన కలిగించటం, ఎక్కడ ప్రమాదం జరిగినా క్షణాల్లో అక్కడకు వెళ్లి రూ.లక్షల విలువైన సొమ్మును బూడిదపాలు కాకుండా చేయటం శ్రీనివాస్ విధి.

సాధించిన అవార్డులు

● 1989నుంచి నాలుగేళ్ల పాటు హోంగార్డుగా పనిచేస్తూనే ఉన్నతాధికారుల జీపు డ్రైవర్‌గా పనిచేశారు. విధుల పట్ల బాధ్యతగా ఉండే శ్రీనివాస్ అప్పటి పెద్దపల్లి ఏసీపీ వెంకటేశ్వరరావు, వినయ్‌రంజన్‌రాయ్‌నుంచి పలుమార్లు నగదు పురస్కారాన్ని అందుకున్నారు.

● 1998లో జరిగిన ప్రాణహిత, 2003లో జరిగిన గోదావరి పుష్కరాల్లో అప్పటి కలెక్టర్ సుమిత దావ్ర నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

● 2010-12లో జరిగిన మేడారం సమ్మక్క-సారక్క జాతరలో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు కలెక్టర్ శ్రీధర్‌నుంచి అవార్డును అందుకున్నారు.

● 2011లో మంథని అగ్నిమాపక కేంద్రంలో పనిచేస్తూ జిల్లాస్థాయి ఉద్యోగిగా అవార్డును అందుకున్నారు. గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా అప్పటి కలెక్టర్ జీడీ అరుణ నుంచి అవార్డును అందుకున్నారు.

● 2016 ఆగస్టులో జరిగిన కృష్ణా పుష్కరాల్లో సక్రమంగా విధులు నిర్వర్తించినందుకు నల్లగొండ జిల్లా కలెక్టర్ సత్యనారాయణరెడ్డి నుంచి అవార్డును అందుకున్నారు. ఇలా 25ఏళ్ల సర్వీసులో పలుమార్లు ఉన్నతాధికారులనుంచి అవార్డులు పొందారు.

వైకల్యాన్ని జయించా

పెద్దమల్ల శ్రీనివాసరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్, కేయూ

● ఖమ్మం సంక్షేమవిభాగం



చిన్నతనంలో పోలియో వచ్చి రెండు కాళ్లు చచ్చుబడ్డాయి. ఇంటినే ప్రపంచంగా తలిచాడు. అమ్మానాన్ననే గురువులుగా భావించాడు. కృషి పట్టుదలతో చదివి మారుమూల పల్లె నుంచి విశ్వవిద్యాలయ స్థాయికి ఎదిగాడు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా దివ్యాంగుల సెల్ డైరెక్టర్‌గా పనిచేస్తూ మన్ననలు పొందుతున్నారు దివ్యాంగుడు పెదమళ్ల శ్రీనివాసరావు. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఎంతో ఆత్మీయంగా మాట్లాడారు. ఆ ముచ్చట మీకోసం...

ఇంటి దగ్గరే చదువుకున్నా..

ఖమ్మం జిల్లా ఎర్రుపాలేం మండలంలోని బనిగండ్లపాడు మా సొంతూరు. అమ్మ లక్ష్మీనర్సమ్మ, నాన్న నాగేశ్వరరావు. ఎనిమిదేళ్ల వయస్సున్నప్పుడు పోలియో మహామ్మారీకి నా రెండు కాళ్లు చచ్చుబడిపోయాయి. అప్పటి నుంచి ఇంట్లోనే ఉన్నా. అమ్మా, నాన్న గురువులుగా చదువుకున్నా. వారు చదువుతో పాటు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చారు.

డాక్టరేట్ సాధించా..

సమాజానికి ఏదైనా చేయాలనే తపనతో ఎంఏ న్యాయశాస్త్ర పట్టా పొందాను. 1996- 1998వరకు ఎంఏ, 1998నుంచి2001వరకు ఎల్‌ఎల్‌బీ పూర్తి చేశా. 'అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ వెల్ఫేర్ ప్రొగ్రామ్స్ ఫర్ ఫిజికల్లీ చాలెంజ్డ్ పర్సన్స్ ఇన్ ఏపీ- ఏ స్టడీ' అనే అంశంపై ప్రభుత్వ పర్యవేక్షణలో 2002నుంచి 2006 వరకు పరిశోధన చేశా. కాకతీయ విశ్వవిద్యాలయం 18వ స్నాతకొత్సవంలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ లింగమూర్తి నుంచి డాక్టరేట్‌ను తీసుకున్నా.

పేద కుటుంబం..

మాది నిరుపేద కుటుంబం. వైకల్యం ఉన్నా ఏనాడు వెనకడుగు వేయలేదు. వైకల్యం గురించి ఆలోచించలేదు. అమ్మా, నాన్న పూర్తి సహాకారంతో ఆర్థిక ఇబ్బందులు అధిగమించా. పట్టుదలను పెంచి రాత్రింబవళ్లు చదివా. నాకు వచ్చిన వైకల్యంపైనే పరిశోధన చేసి డాక్టరేట్‌ను పొందా.

చాలా అవార్డులొచ్చాయి..

కేయూ 30వ వ్యవస్థాపక దినోత్సవాన రీసర్చ్ పేపర్స్ అందుకున్నా. విశాఖపట్టణానికి చెందిన అర్విత సంస్థ 'తెలంగాణ రత్న' అవార్డు ప్రదానం చేసింది.

దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించాలి..

దివ్యాంగులకు రాయితీలు కల్పించాలి. మండల స్థాయిలో దివ్యాంగుల కోసం అధికారిని నియామకం చేయాలి. దివ్యాంగులు వారి వైకల్యం గురించి ఆలోచించకుండా మందుకు సాగాలి.

సింగరేణిలో సీఎంపీఎఫ్ చెల్లింపుల్లో జాప్యం

ఇల్లెందుటౌన్,జనవరి6: సింగరేణి సంస్థలో రిటైరైన కార్మికులకు కోల్‌మైన్స్ ప్రావిడెంట్‌ఫండ్ (సీఎంపీఎఫ్)ను వెంటనే ఇవ్వాల్సి ఉన్నా యాజమాన్యం పెండింగ్‌లో ఉంచుతోంది. సింగరేణి వ్యాప్తంగా నాలుగు నెలలుగా సుమారు 600లోపు కార్మికులు పదవి విరమణ పొందారు. సింగరేణి కార్మికుల జీతాల నుంచి సీఎంపీఎఫ్ పేరుతో రికవరీ చేసిన డబ్బుల వివరాలను ఏటా అకౌంట్ ఇయర్ తరువాత గడిచిన సంవత్సరం వివరాలు, సర్వీస్ యొక్క మొత్తం వివరాలు స్లిప్‌ల ద్వారా, స్టేట్‌మెంట్ ద్వారా తెలియజేసేవారు. ప్రతీ కార్మికుడికి సీఎంపీఎఫ్ పాస్ పుస్తకంలో పూర్తి వివరాలు ఆ పుస్తకంలో కార్మికుడి సంతకం తీసుకునేవారు. 2017 సంవత్సర ఇంకా తెలియజేయకపోవడంతో కార్మికులు ఆందోళనలకు గురవుతున్నారు. పదవీవిరమణ పొందిన కార్మికుడి లీవులు మిగిలివుంటే వాటికి పేమెంట్ చేయాల్సి ఉంది.



8న సీఎంపీఎఫ్ ఎదుట ధర్నా
- ఎం. సారయ్య, సీఐటీయూ

సీఎంపీఎఫ్ సమస్యల పరిష్కారం కోసం 8న కొత్తగూడెంలో సీఎంపీఎఫ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నాం. నాలుగు నెలలుగా దిగిపోయిన కార్మికులకు సీఎంపీఎఫ్ ఇవ్వడంలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

పట్టించుకోని గుర్తింపు సంఘం
కె.సారయ్య, ఏఐటీయూసీ



నాలుగు నెలలుగా సీఎంపీఎఫ్ సమస్యను గుర్తింపు సంఘం పట్టించుకోవడంలేదు. కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అధికారులు పట్టించుకోకపోయిన గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ స్పందించడంలేదు.

లోక కల్యాణార్థం చండీయాగం



లోక కల్యాణం కోసం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ఆరెగూడెంలోని సీతారామచంద్ర స్వామి, ఆంజనేయ స్వామి దేవాలయాల్లో నిర్వహిస్తున్న శ్రీనవచండీ, నవగ్రహ, నక్షత్ర, మహామృత్యుంజయ రుద్రసహిత మహా శాంతియాగాన్ని భక్తులు శనివారం అధిక సంఖ్యలో తిలకించారు. ఇంగువ రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభమైన ఈ క్రతువు సోమవారం వరకు కొనసాగనుంది. **- ఆరెగూడెం(నేలకొండపల్లి)**

నూనె ఉత్పత్తి లక్ష్యం.. 2.20లక్షల టన్నులు

- త్వరలో రైతులకు శిక్షణ తరగతులు
- ఆయిల్ రిఫైనరీ ఏర్పాటుపై ఆలోచన
- ఆయిల్‌ఫెడ్ ఎండీ వీరబ్రహ్మయ్య

అశ్వారావుపేట, జనవరి6: వచ్చే ఏడాది 2.20లక్షల టన్నుల నూనె ఉత్పత్తిని లక్ష్యంగా పెటుకున్నామని ఆయిల్‌ఫెడ్ ఎండీ వీరబ్రహ్మయ్య తెలిపారు. శనివారం మండల పరిధిలోని అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీని పరిశీలించారు. అనంతరం ఆయిల్‌ఫెడ్ డివిజన్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పామాయిల్ సాగు విధానంపై పవర్‌పాయింట్‌ను ఎండీ పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఏడాది అశ్వారావుపేట, అప్పారావుపేట ఫ్యాక్టరీల్లో 1.35లక్షల టన్నుల ఆయిల్‌ను ఉత్పత్తి చేశామన్నారు. వచ్చే ఏడాది అశ్వారావుపేట ఫ్యాక్టరీలో 80లక్షలు టన్నులు, అప్పారావుపేట ఫ్యాక్టరీలో 1.40లక్షల టన్నుల నూనెను ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించి, సిబ్బందికి దానిపై దిశానిర్దేశం చేశామన్నారు.తోటల సాగుపై అవగాహన కల్పించేందుకు రైతులకు శిక్షణ తరగతులు, అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. వీటితో పాటు పామాయిల్ తోటలను, ఫ్యాక్టరీలను రైతులకు చూపిస్తామని, తద్వారా సాగును ప్రోత్సహించటానికి అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్రంలో 183 మండలాల్లో పామాయిల్‌సాగుకు అనుకూలంగా ఉందని ఆయిల్‌ఫెడ్ ఎండీ వీరబ్రహ్మయ్య తెలిపారు.

ఆయిల్ రిఫైనరీ ఏర్పాటుపై ఆలోచన

ఆయిల్‌రిఫైనరీ యూనిట్ స్థాపన సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నామని, సంస్థ కెపాసిటీ, మార్కెట్, పెట్టుబడులు, నూనెలభ్యత వంటి అంశాల ఆధారంగా రిఫైనరీ యూనిట్ స్థాపన జరుగుతుందని, వీటిపై అధ్యయనం చేస్తున్నామన్నారు. పంట టన్ను ధర రూ.10వేలు ఉండాలని కల్టివేషన్ ఆఫ్ కాస్ట్ కమిటీని ప్రతిపాధనలు పంపినట్టు ఆయన తెలిపారు. మార్కెట్‌లో పామాయిల్ గెలల ధరలు, నూనె ధరల నియంత్రణలో ఆయిల్‌ఫెడ్ కీలకంగా వ్యవహరిస్తుందని, ఆయిల్‌ఫెడ్ నిర్ణయించిన ధరను బట్టి, ప్రైవేటు సంస్థలు ధరలను నిర్ణయిస్తారని ఆయిల్‌ఫెడ్ ఎండీ వీరబ్రహ్మయ్య తెలిపారు. అశ్వారావుపేట పామాయిల్‌ఫ్యాక్టరీలో తుక్కు అమ్మకాలలో జరిగిన కుంభకోణం విషయాన్ని పరిశీలిస్తానని ఆయన తెలిపారు. సమావేశంలో ఆయిల్‌ఫెడ్ సీనియర్ అధికారి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌ను తిలకిస్తున్న ఆయిల్‌ఫెడ్ ఎండీ వీరబ్రహ్మయ్య

కేసుల పరిష్కారానికే అదనపు కోర్టులు

- జిల్లా జడ్జి లక్ష్మణ్
- ఇల్లెందులో అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రారంభం



మాట్లాడుతున్న జిల్లాన్యాయమూర్తి లక్ష్మణ్

ఇల్లెందు,జనవరి6: కేసుల సత్వర పరిష్కారం కోసమే అదనపు కోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా జడ్జీ ఎం. లక్ష్మణ్ పేర్కొన్నారు. శనివారం ఇల్లెందులో సెకండ్ అడిషనల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇల్లెందు కోర్టులో దాదాపు మూడువేల కేసులు ఉన్నాయని చెప్పారు. వాటిని సత్వరం పరిష్కరించాలన్న యోచనతోనే ఇల్లెందులో రెండో అదనపు జ్యూడిషియల్ కోర్టును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం సబ్ జడ్జీ వెంకటరమణ, ఇల్లెందు జూనియర్ సివిల్ జడ్జీ శ్రీనివాసరావు, డీఎస్పీ జీ. ప్రకాశ్‌రావు, సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ కే. లక్ష్మీనారాయణ, ఏపీపీ నర్సయ్య, ఇల్లెందు బార్‌కౌన్సిల్ అధ్యక్షుడు నర్సింగ్ శ్రీనివాస్, సభ్యుడు కొల్లి సత్యనారాయణ, పాల్గొన్నారు.

అటవీశాఖకు భూమి ఇచ్చేందుకు సర్వే

- అటవీ, రెవెన్యూ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం



జూలూరుపాడులో మ్యాప్‌ను పరిశీలిస్తున్న అధికారులు

జూలూరుపాడు, జనవరి06: మండలంలోని ప్రభుత్వ భూములను అటవీ - రెవెన్యూ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అధికారులు సర్వే చేశారు. సీతారామ ప్రాజెక్ట్ కాలువ నిర్మాణానికి అటవీ భూమిని కేటాయించడంతో, ఆ శాఖకు తిరిగి కొంతభూమిని అప్పగించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో జూలూరుపాడు, పడమటనర్సాపురం, కాకర్లలో ప్రభుత్వ భూముల్లో గల గుట్టలను పరిశీలించారు. తహసీల్దార్ జక్కని స్వర్ణ, జూలూరుపాడు అటవీ రేంజ్ అధికారి బి.నాగ సాయిప్రసాద్ ఆ భూముల మ్యాప్‌లను పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్నామని తెలిపారు. అటవీ భూమిలో సీతారామ ప్రాజెక్ట్ కాలువను నిర్మిస్తుండడంతో ప్రత్యమ్నాయ భూమిని అటవీ శాఖకు అప్పగించేందుకు ఈ సర్వే జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ శ్రీనివాసరావు, అటవీశాఖ సిబ్బంది రాజేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పినపాక

ఎంఆర్‌పీఎస్ దీక్షలకు సీపీఐ మద్దతు

మణుగూరు, జనవరి6: ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ అక్రమ అరెస్ట్‌కు నిరసనగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సీపీఐ నేతలు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. శనివారం రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించిన సీపీఐ జిల్లా నేత సరెడ్డి పుల్లారెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ఉద్యమాలను అణగదొక్కాలనుకోవడం అవివేకమన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు లక్ష్మీనారాయణ, సుధాకర్‌రెడ్డి, సర్వర్, సుధాకర్, నారాయణ, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

మణుగూరు

- సత్యభాస్కర ఒక్కక్షణం
- సీతారామ ఎంసీఏ

పినపాక మండల అధికారుల సమాచారం

తహసీల్దార్:9652528386
ఎంపీడీవో : 9440906951
ఎంఈవో : 9959087110
సీఐ బయ్యారం : 9440795328
ఎస్ఐ, కరకగూడెం:9440904284
ఎస్ఐ బయ్యారం:9440904283
రేంజ్ అధికారి : 9440816277
విద్యుత్ ఏడీఈ : 9440811536
వెలుగు ఏపీఎం : 9704789715
సీడీపీవో : 7095556826
పీఆర్ ఏఈ : 9959156956
ఇరిగేషన్ ఏఈ : 9652177622
ఐటీడీఏ ఏఈ : 8142574999
వ్యవసాయాధికారి : 72888942

అశ్వాపురం మండలంలో..

తుమ్మల విస్తృత పర్యటన

మిషన్ భగీరథ వైస్‌చైర్మన్, సీఎంవోతో కలిసి పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న తుమ్మల తదితరులు

మణుగూరురూరల్, జనవరి6: రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం అశ్వాపురం మండలంలో పర్యటించారు. మిషన్ భగీరథ వైస్‌చైర్మన్ ప్రశాంత్ రెడ్డి, సీఎంవో ప్రత్యేక కార్యదర్శి స్మితా సబర్వాల్‌తో కలిసి.. మండలంలో చేపట్టిన మిషన్ భగీరథ పనులను పర్యవేక్షించారు. అనంతరం అధికారులతో సమావేశమై పనులను సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, భద్రాచలం సబ్ కలెక్టర్ పమెలా సత్పథి, ఖమ్మం జేసీ వినయ్ కుమార్, వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. డీఎస్పీ సాయిబాబా ఆధ్వర్యంలో సబ్ డివిజన్ సీఐలు, ఎస్‌లు బందోబస్తు నిర్వహించారు.

పర్యటన ఇలా..

ఉదయం 8:50 గంటలకు మంత్రి, ఇతర అధికారులు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి హెలికాప్టర్‌లో చేరారు. అనంతరం కుమ్మరిగూడెం వద్ద నిర్మిస్తున్న గోదావరి ఇన్‌టెక్‌వెల్‌ను పరిశీలించారు. అనంతరం రథంగుట్ట వద్ద ప్రాజెక్టు నిర్మాణ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మరిపెడ బంగ్లా వెళ్లారు. సమావేశానికి వచ్చిన అధికారులు నివేదిక తయారీలో వేదిక వద్ద బిజీగా కనిపించారు.


అధికారుల మాటామంతీ...


సమీక్షలో మాట్లాడుతున్న తుమ్మల


మంత్రి కాన్వాయ్


స్మితా సబర్వాల్, కలెక్టర్ హన్మంతు చర్చలు

వైద్య శిబిరానికి స్పందన

మణుగూరు, జనవరి6: సింగరేణి వైద్య బిభాగం, సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం నిర్వాసిత పద్మగూడెం గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. శిబిరాన్ని సేవా అధ్యక్షురాలు ఉమ ప్రారంభించి మాట్లాడారు. సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యతలో బాగంగా నిర్వహించే ఉచిత వైద్య శిభిరాలను గ్రామంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరంలో సేవా సభ్యులు నాజర్‌పాషా, జమీలబేగం తయారుచేసిన రొట్టెలను రోగులకు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో సింగరేణి ఆస్పత్రి వైద్యులు రాజీవ్‌తేజ, ఏరియా వెల్ఫేర్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, సభ్యులు హుమాయన్, జ్యోతి, వైద్య సిబ్బంది సుధారాణి, రాంబాయి, యూసఫ్, ప్రసాద్, వీరయ్య, పద్దం నాగేశ్వరరావు, పూనెం శ్రీను తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న ఉమ

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మణుగూరురూరల్, జనవరి6: అనారోగ్యంతో బాధపడుతున్న బూర్గంపాడు మండలానికి చెందిన సలోమికి సీఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన రూ.21 వేల చెక్కును శనివారం ఎమ్మెల్యే పాయం వెంటేశ్వర్లు తన నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. ఆదివారం సమితిసింగారం పరిధిలో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించి.. ఆర్టీసీ డిపో వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. అభివృద్ధిలో వెనుకాడేదే లేదని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ విజయనిర్మల, నాయకులు ముత్యం బాబు, లక్ష్మారెడ్డి, పెద్ది నాగకృష్ణ, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.


చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

'పుస్తక పఠనంతోనే విజ్ఞానం'

గుండాల, జనవరి 6: పుస్తక పఠనంతోనే విద్యార్థులకు విజ్ఞానం అందుతుందని, అందుకు పుస్తకాలను శ్రద్ధగా చదవాలని గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ కోరారు. కోరారు. శనివారం గుండాలలోని గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల, కస్తూర్బా పాఠశాలలకు ఉచితంగా పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుస్తకాల్లో దాగి ఉన్న అక్షరాలను, మేధావులు, విద్యావంతులు రాసిన కథనాలను క్షుణ్ణంగా చదవాలన్నారు. గ్రంథాలయాల అభివృద్ధిపై దృష్టి పెట్టామన్నారు. ప్రతి మండల కేంద్రంలో భవనం నిర్మించేందుకు నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. డీఎస్పీ ప్రకాశరావు మాట్లాడుతూ..మన్యంలోని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిగమించేందుకు పుస్తక పఠనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ తుమ్మ గోపి, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్, హైస్కూల్ హెచ్‌ఎం సదానందం, ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దిండిగాల రాజేందర్

యువత చెడుమార్గంలో నడవొద్దు: డీఎస్పీ

గుండాల, జనవరి 6: పల్లెల్లోని యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, పట్టుదలతో ముందుకు సాగాలని ఇల్లెందు డివిజనల్ పోలీస్ అధికారి జి.ప్రకాశరావు అన్నారు. శనివారం గుండాల పోలీస్ స్టేషన్‌లో క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం నేరుగా స్టేషన్‌కు వచ్చి సమస్యలను చెప్పుకోవాలని సూచించారు. గ్రామాల్లో రహదారులు, సాగునీటి సమస్యలను నేరుగా పోలీసులకు తెలపాలన్నారు. గ్రామాల్లో నాటుసారాను నియంత్రించే విషయంలో యువకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ తుమ్మ గోపి, ఎస్ఐ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

శాంతి మార్గంలో నడవాలి

ప్రజలు పోలీసులకు సహకరించి, పోలీసుల సహకారం పొందాలని, దాంతో గ్రామాల్లో శాంతియూతంగా జీవించ వచ్చునని ఇల్లెందు డీఎస్పీ ప్రకాశరావు అన్నారు. శనివారం కాచనపల్లి పోలీస్ స్టేషన్‌లో జరిగిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో జరిగే చిన్నచిన్న ఘర్షణలను స్టేషన్ పరిధిలో పరిష్కరించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గుండాల సీఐ గోపి, కాచనపల్లి ఎస్ఐ గడ్డం ప్రవీణ్‌కుమార్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.


వాలీబాల్ కిట్లను అందజేస్తున్న డీఎస్పీ

షార్ట్‌సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

బూర్గంపాడు, జనవరి 6: బూర్గంపాడు మండల పరిధిలోని సారపాకలో గల గాంధీనగర్ కాలనీలో శనివారం షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధమైంది. పల్లపు రమాదేవి నివాసముంటున్న పూరి గుడిసె ఈ ప్రమాదంలో దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో లక్ష రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు గుర్తించారు.

'రైతు అభివృద్ధే టీఆర్ఎస్ లక్ష్యం'

ఆళ్లపల్లి,జనవరి 6: రైతుల అభివృద్ధి టీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఆళ్లపల్లి టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమరం శంకర్‌బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకురల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతును రాజుచేయాలన్నదే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి రంగానికి నిరంతరం ఉచిత విద్యుత్ సరఫరాను ప్రారంభించిందన్నారు. రైతుల అప్పుమాఫిచేసి వారి వ్యవసాయానికి పెట్టుబడి కోసం ముందే నాలుగువేల రూపాయాలను రైతు ఖాతాలో జమచేస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి వెంకటయ్య, అతహార్, బాబా, సుబ్బారావు పాల్గొన్నారు.

'జీవో 19ని రద్దు చేయాలి'

చర్ల, జనవరి 6: అంగనవాడీలను వేధింపులకు గురిచేస్తున్న జీవో నెం 19ని రద్దు చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షుడు కె.బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అనేక పథకాలను ప్రభుత్వం ప్రవేట్ పరం చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. ఆ నిర్ణయాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాధాకుమారి, కారం నరేష్, హైమావతి, విజయ శీల, సమ్మక్క, కృష్ణవేణి, దేవి, విజయలక్ష్మి, సావిత్రి భానుమతి తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

భద్రాచలం

- ఉదయభాస్కర్ మిడిల్ క్లాస్ అబ్బాయి
- విజయభాస్కర్ హలో
- గోపాలకృష్ణ టైగర్ జిందాబాయి
- శివం (సారపాక) రోమియో జూలియట్

దుమ్ముగూడెం అధికారుల సమాచారం

తహసీల్దార్	:7680026361
ఎంపీడీఓ	:9440906956
ఎస్ఐ	:9440795307
ఎంఈఓ	:9912170410
రేంజిఅధికారి	:9440810347
విద్యుత్‌శాఖ ఏఈ	:9440811554
మండల ఏఓ	:7288894265
పీఆర్ జేఈ	:9440564966
ఈఓఆర్డీ	:9492091891
ఎక్సైజు సీఐ	:9440902683
వెటర్నరీ వైద్యుడు	:9704068729
దుమ్ముగూడెం పీహెచ్‌సీ	:9989027131
నరసాపురం పీహెచ్‌సీ	:8977425496
పర్ణశాల పీహెచ్‌సీ	:9963300896
తాలిపేరు డీఈ	:7075238444
ఇరిగేషన్ ఏఈ	:9100040649
టెలికాం ఏఈ	:9441558855

సందడే.. సందడి..

భద్రాద్రిలో ఎంపీటీసీ-7 ఎన్నికల కోలాహలం • జోరుగా పార్టీల ప్రచారం • ఇంటింటికీ తిరుగుతున్న నేతలు


టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రచారం..


సీపీఎం ప్రచారం..


ప్రచారంలో బీజేపీ నేతలు


టీడీపీ మిత్రపక్షాల...

భద్రాచలం, జనవరి 6: భద్రాచలంలో ఎంపీటీసీ-7కు జరిగే ఉప ఎన్నిక ప్రచారం ఊపందుకుంది. జనవరి 11న జరిగే ఎన్నికలో విజయం సాధించాలన్న లక్ష్యంతో రాజకీయ పార్టీలు తమ ప్రచార జోరును పెంచాయి. టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇస్లావత్ స్వరూప గెలుపు కోసం టీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం కొత్తకాలనీ, ఎఎంసీ కాలనీ, అశోకనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మానె రామకృష్ణ, మండల అధ్యక్షుడు యశోద నగేష్ ప్రచారంలో పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను వివరిస్తూ తమ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. అలాగే సీపీఎం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అభ్యర్థి కుంజా విజయకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజల సమస్యలు పరిష్కారం కోసమే నిరంతరం శ్రమించే సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎస్ శంకర్‌రావు, పి.సంతోష్, ఎస్. సంతోష్, సీహెచ్ మాధవరావు పాల్గొన్నారు. బీజేపీ అభ్యర్థి సున్నం భూ లక్ష్మి విజయాన్ని కాంక్షిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి తదితరులు ప్రచారం నిర్వహించారు. టీడీపీ మిత్రపక్షాల అభ్యర్థి తాటి సావిత్రి గెలుపును కోరతు టీడీపీ నాయకులు కొమరం ఫణీశ్వరమ్మ, కొడాలి శ్రీనివాసన్, సీపీఐ, వైసీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు.

విమర్శలు మానుకోండి: కాంగ్రెస్


మాట్లాడుతున్న విజయభాస్కర్ రెడ్డి

చర్ల, జనవరి 6: భద్రాచలం నియోజకవర్గంలోని కొంత మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీలోనే ఉంటూ నియోజక ఇన్‌చార్జ్ నల్లపు దుర్గా ప్రసాద్‌పై ఆరోపణలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆవుల విజయ భాస్కర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు నాయుడు కోరారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి దుర్గా ప్రసాద్ కృషి చేస్తున్నారని అన్నారు. అలాటి వ్యక్తిపై అరోపణలు చేయడం బాధాకరమన్నారు. ఆరోపణలుమాని పార్టీ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. సమావేశంలో అలవాల బాలు, గుండేపూడి భాస్కర్‌రావు, సాల్మన్ పాల్గొన్నారు.

'ఆరోపణలను సహించేది లేదు'

దుమ్ముగూడెం: కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దుర్గాప్రసాద్‌పై ఆరోపణలు చేస్తే సహించబోమని కాంగ్రెసు మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ అధికారంలో లేకపోయినా అన్ని మండలాలు తిరిగి అభివృద్ధికి కృషి చేస్తున్న దుర్గాప్రసాద్‌పై ఆరోపణలు మానుకోవాలని కోరారు. సమావేశంలో మాజీ మండల అధ్యక్షుడు శీతారామారావు, నాయకుడు వేముల వెంకటేశ్వరావు, సంగీతరావు, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

'సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండాలి'

దుమ్ముగూడెం జనవరి 6: సంఘ విద్రోహక శక్తులకు దూరంగా ఉండాలని ఎస్ఐ బాలకృష్ణ పిలుపు నిచ్చారు. మండలంలోని మారుమాల అటవీ ప్రాంతం ఎర్రబోరు గిరిజనులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దురలవాట్లకు యువతదూరంగా ఉండాలని సూచించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు యువత, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గౌరమ్మ, గ్రామపెద్దలు, ప్రత్యేక పోలీసు బృందాలు పాల్గొన్నాయి.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

దుమ్ముగూడెం జనవరి 6: మండల పరిధి కాటాయిగూడెం వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నందులచెలకకు చెందిన సోడి వీరాస్వామి, సోడి లక్ష్మయ్యలు తీవ్రంగా గాయపడ్డారు. ఛత్తీస్‌గఢ్ మారాయిగూడెంలోని ఓ కార్యక్రమానికివెళ్లి ద్విచక్రవాహనంపై తిరిగి వస్తున్న క్రమంలో కాటాయిగూడెం సమీపంలోని కల్వర్టుకు ఢీకొట్టారు. దీంతో ఇద్దరికీ తలభాగంలో తీవ్రగాయమవగా, లక్ష్మయ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. 108 వాహనంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఆట వస్తువుల పంపిణీ

భద్రాచలం, జనవరి 6: భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీలో గల ఎంపీయుపీఎస్ పాఠశాలలో శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేఏ జయరావు అధ్యక్షత వహించగా మండల విద్యాశాఖ అధికారి కె.వెంకటేశ్వరరావులు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు.. క్రీడల్లోనూ రాణించాలని కోరారు. అన్ని రంగాల్లోనూ ప్రావీణ్యం చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గాదె మాధవరెడ్డి, కోశాధికారి కృష్ణమోహన్, అధ్యక్షులు శంకర్, ప్రసాద్, సభ్యులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పల ఇరుముళ్లు


ఇరుముళ్లు జరుగుతున్న దృశ్యం

చర్ల, జనవరి 6: చర్ల మండల పరిధిలోని తేగడ వద్దనున్న అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం 72 మంది అయ్యప్ప స్వాములకు ఇరుముళ్ల కార్యక్రమం జరిగింది. ఉదయం నుంచే ఆలయంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వాములు నాగరాజు, హరిబాబు ఇరుముడి కట్టారు. తహసీల్దార్ సురేష్ కుమార్ దంపతులు అన్నదాన నిర్వహించారు.

రామచంద్రునిపేట పాఠశాలను తనిఖీ చేసిన ప్యానల్ బృందం

దుమ్ముగూడెం, జనవరి 6: మండలంలోని రామచంద్రునిపేట ప్రభుత్వ గిరిజన బాలికల పాఠశాలను ప్యానల్ బృందం సందర్శించింది. ఎల్.రామారావు ఆధ్వర్యంలో పాఠశాల నిర్వహణ, రికార్డులు, విద్యార్థుల ప్రగతి పత్రాలు, మూల్యాంకనం పేపర్లు అన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే ప్రైమరీ పాఠశాలలో కూడా తనిఖీలు నిర్వహించారు. సమావేశంలో బి.సైదులు, శంతన్, హనుమంతు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రాక్టరు ప్రమాదంలో ఒకరి మృతి

దుమ్ముగూడెం జనవరి 6: దుమ్ముగూడెం మండలంలోని కోయనరసాపురం సమీపంలో శనివారం రాత్రి జరిగిన ట్రాక్టరు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ట్రాక్టరు లక్ష్మీనగరానికి చెందిన సంతవ్యాపారి శ్రీనివాసరెడ్డిదిగా సమాచారం. మల్లంపేట నుంచి ధాన్యం తెచ్చే క్రమంలో ప్రమాదం జరిగింది. ఈఘటనలో పెదనల్లబల్లికి చెందిన డ్రైవరు పాయం నాగరాజుకు కాళ్లు విరగ్గా, ఏపీలోని చింతూరు మండలం అల్లిగూడేనికి చెందిన హెల్పరు మృతి చెందాడు. ఐతే ప్రమాదం తీరుపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

గంగిరెద్దుల ఆట సంస్కృతిలో భాగం

- ఎస్పీ అంబర్‌కిషోర్ ఝూ

కొత్తగూడెం సాంస్కృతికం, జనవరి6: సంక్రాంతి సందర్భంగా గంగిరెద్దుల ఆట హిందూ సంస్కృతిలో భాగమని ఎస్పీ అంబర్ కిషోర్ ఝూ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారసత్వంగా వస్తున్న ఆటకు జిల్లా పోలీసుల తరుపున ఎటువంటి ఆటంకం ఉండదని స్పష్టం చేశారు. సాంప్రదాయ గంగిరెద్దుల క్రీడను నిర్వహించేందుకు పూర్తి అనుమతి ఉందన్నారు. రహదారులపైన, చౌరస్తాల వద్ద బిక్షాటన చేస్తూ ప్రజలకు ఆటంకం కలిగిస్తున్న వారిని మాత్రమే పోలీసులు అదుపులోకి తీసుకుని పునరావాస కేంద్రాలకు తరలిస్తారని చెప్పారు.

మావోయిస్టుల గుప్పిట్లో దండకారణ్యం

సరిహద్దులో పద్దెనిమిది రోజులుగా నిలిచిన రహదారి పనులు

వాళ్లు అనుమతిస్తేనే సంతలు

కిష్టారం ప్రాంతంలో భారీగా ఐఈడీల ఏర్పాటు?

దుమ్ముగూడెం జనవరి6: సరిహద్దు ఛత్తీస్‌గఢ్ అటవీప్రాంతంపై మావోయిస్టుల పట్టుకొనసాగుతోంది. అభివృద్ధి పేరిట రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తున్నప్పటికీ, అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతున్నాయి. రెండేళ్ల పాటు సజావుగా సాగిన రహదారి నిర్మాణ పనులకు ఇకపై అడ్డే లేదనుకున్న తరుణంలో మావోయిస్టుల వరుస సవాళ్లు ఉలిక్కిపడేలా చేశాయి. రహదారుల నిర్మాణం ఇకపై ముందుకు కొనసాగితే తాడోపేడో తేల్చుకుంటామనే సంకేతాలను పంపిన మావోయిస్టులు యుద్ధభేరి మోగించారు. దీంతో పద్దెనిమిది రోజుల పాటు జరిగిన రహదారి పనులు నిలిచిపోయాయి. గతంలో మావోయిస్టుల ప్రతిఘటనలను ఎదుర్కొని రహదారి పనులు కొనసాగించిన కాంట్రాక్టర్లు ప్రస్తుత పరిణామాలతో ఒకింత ఆత్మస్థైర్యం కోల్పోయినట్లు కనబడుతోంది.

భారీగా ఐఈడీల అమరిక

కిష్టారం అటవీప్రాంతంలో సీఆర్‌పీఎఫ్, డీజీ, కోబ్రా దళాలను ఎదుర్కొనేందుకు ఇప్పటికే నాల్గువందలకు పైగా ఐఈడీ (ప్రెషర్) బాంబులను మావోయిస్టులు అమర్చారని తెలుస్తోంది. ఆ ప్రాంతంపై పట్టు సాధించాలంటే పోలీసు బలగాలకు కత్తిమీద సామువంటిదే. ఇప్పటికే కిష్టారం పోలీసుస్టేషను పరిధిలో కాసారం వద్ద డిసెంబరు 20వతేదీన 30 వాహనాలను దహనం చేశారు. వారం గడవక ముందే ధర్మపేట లోలెవల్ బ్రిడ్జిని పేల్చేశారు. ఆ మరుసటి రోజున పైడిగూడెం సీఆర్‌పీఎఫ్ క్యాంపును అనుకొని ఉన్న గుడారంలోకి వచ్చిన మావోయిస్టులు రహదారిపనివాళ్లను బెదిరించి సంచలనం సృష్టించారు. మావోయిస్టులు కావాలనే వరుస కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నట్లు కనబడుతోంది. కాసారం వాహన దహన ప్రాంతం కిష్టారం సీఆర్‌పీఎఫ్ క్యాంపుకు కిలోమీటరు దూరంలో ఉండగా, లోలెవల్ బ్రిడ్జి ధర్మపేట క్యాంపునకు వందమీటర్లలోపే ఉంది. దీంతో పోలీసు బలగాలను కిష్టారం అడవుల్లోకి రప్పించి పైచేయి సాధించాలనే వ్యూహంతో మావోయిస్టులు ఉన్నట్లు కనబడుతోంది.

మావోయిస్టుల ఇలాకాపై పట్టుదక్కేనా?

కిష్టారం నుంచి జేగురుగొండ వరకు రహదారిని నిర్మించాల్సి ఉంది. కాగా ఈ ప్రాంతంలో మావోయిస్టుల ప్రాభల్యం చాలా ఎక్కువ. ఇటీవల వాహన దహనం జరిగిన కాసారం అటవీ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తెచ్చుకోవాలని ఇప్పటికే కుంట ఎస్పీ సీఆర్‌పీఎఫ్ అధికారులను కోరినట్లు తెలిసింది. ఐతే ఆ ప్రాంతంలో మావోయిస్టులు భారీగా మందుపాతరను అమర్చారనే సమాచారం ఉన్న సీఆర్‌పీఎఫ్ అధికారులు ప్రణాళికాబద్ధంగా సాగాలనే వ్యూహంతో ఉన్నట్లు కనబడుతోంది. మావోయిస్టుల ఉచ్చులో పడకుండా స్థానిక ఆదివాసీల సహకారంతో ముందుకు సాగాలని సీఆర్‌పీఎఫ్ బలగాలు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలపై ఏ క్షణం ఏం జరుగుతుందోనని ఆదివాసీలు బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.



కిష్టారం సమీపంలో జరుగుతున్న పనులు(ఫైల్)

మావోయిస్టులు అనుమతిస్తేనే సంతలు!

ఇటీవల కాలంలో మావోయిస్టుల హెచ్చరికల నేపథ్యంలో కొద్దిరోజుల పాటు సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని వారాంతపు సంతలు నిలిచిపోయాయి. సీఆర్‌పీఎఫ్ క్యాంపులకు అనుకూలంగా ఉన్న ధర్మపేట, గొల్లపల్లి, కిష్టారం సంతల్లో వ్యాపారానికి అనుమతించిన పోలీసులు మావోయిస్టులకు అనుకూలమైన బూరుగులంక సంతకు వెళ్లొద్దని అదేశించారు. ఐతే బూరుగులంక సంతకు రాకుంటే....మరే ఇతర సంతలకూ అనుమతించమని మావోయిస్టులు హుకుం జారీచేశారు. దీంతో సుమారు నెలరోజుల పాటు నిలిచిపోయిన సంతలు ఎట్టకేలకు మావోయిస్టులు అనుమతించడంతో నాలుగు రోజుల క్రితం మొదలయ్యాయి. రహదారులు నిర్మిస్తే అభివృద్ధి చెందుతామనే అభిప్రాయం కొందరు ఆదివాసీల్లో ఉన్నప్పటికీ, ప్రత్యక్షంగా చెప్పలేని పరిస్థితులు ఇక్కడ ఉన్నాయి.

సీఆర్‌పీఎఫ్ బలగాల కోసం కాపుకాచిన మావోయిస్టులు

దుమ్ముగూడెం మండల సరిహద్దు ఛత్తీగఢ్ కిష్టారం సమీప అటవీప్రాంతంలో సీఆర్‌పీఎఫ్ బలగాలపై మావోయిస్టులు శనివారందాడికి యత్నించినట్లు తెలుస్తోంది. రోడ్డు ప్రారంభానికి వెళుతున్నారనే సమాఆరంతో ఐదు వందల మందిగి పైగా మావోయిస్టులు వీరికోసం పూటుకపల్లి వద్ద కాపుకాసినట్లు సమాచారం. ఓ ఆదివాసీ మహిళ ఈ విషయం బలగాలకు సమాచారమివ్వడంతో ఆ మార్గం గుండా వెళ్లకుండా వెనుదిరిగినట్లు తెలుస్తోంది. ఆ ప్రాంతంలోని మావోయిస్టులు కల్వర్టును పేల్చివేయగా, సీఆర్‌పీఎఫ్ బలగాలు రాకెట్ లాంచర్‌ను ప్రయోగించినట్లు తెలుస్తోంది.

తల్లిదండ్రులను గెంటేశాడు..

పోలీసులను ఆశ్రయించిన వృద్ధ దంపతులు

దమ్మపేట, జనవరి 6: వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను గెంటేసీ, ఇంటికి తాళం వేశాడో కొడుకు. ఈ సంఘటన దమ్మపేట మండలం, మల్కారం గ్రామంలో శనివారం జరిగింది. బంధువులు, పెద్దమనుషులు ఆ కుమారుడితో మాట్లాడినా ఫలితం లేకపోయింది. దీంతో ఆ తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. అంకత నాగయ్య, గంగమ్మలకు ఇద్దరు కుమారులు బ్రహ్మయ్య, వెంకటేశ్వరరావు, కుమార్తెలు సరోజినీ, కుమారి ఉన్నారు. వీరందరికి వివాహాలు జరిపించారు. కుమారులిద్దరికీ ఇరవై ఏళ్ల క్రితమే భారీగా భూమిని పంచిపెట్టాడు. తనకు, భార్య, వితంతువైన కుమార్తె పోషణకు 11 ఎకరాలు ఉంచుకున్నాడు. తన ఇంట్లో రెండు గదుల్లో నాగయ్య కుటుంబం, మరో రెండు గదుల్లో వెంకటేశ్వరరావు కుటుంబంతో నివసిస్తున్నాడు. తనకు ఆసరాగా ఉంటాడని నమ్మి చిన్నకుమారుడైన వెంకటేశ్వరరావుకు తన 11 ఎకరాలు వీలునామా రాశాడు. ఈ భూములు కాకుండా గంగమ్మ పుట్టింటి నుంచి తెచ్చుకున్న రెండు ఎకరాలను స్వంత ఖర్చులకోసం అమ్ముకుంది. నాటి నుంచివీలునామా అమలు పర్చాలని తండ్రిపై గొడవలు ప్రారంభించాడు. వెంకటేశ్వరరావు. గొడవలతో తనను చూస్తాడన్న నమ్మకం కోల్పోయిన నాగయ్య వీలునామా రద్దు చేసుకున్నాడు. ఇటీవల అశ్వారావుపేట మండలం, వినాయకపురంలోని కుమార్తె సరోజిని ఇంటికి వెళ్లి ఆరునెలలుగా ఉంటున్నాడు. సంక్రాంత్రికి సొంత ఇంటిలో గడుపుకుందామని శనివారం భార్యకుమార్తెతో వచ్చాడు. ఈ సమయంలో ఇంటికి తాళం వేసుకుని వెంకటేశ్వరరావు వెళ్లిపోయాడు. సమస్య పరిష్కారానికి బంధువులు, గ్రామపెద్దలు చర్చలకు వెంకటేశ్వరరావు స్పందించకపోవడంతో, గత్యంతరం లేక నాగయ్య పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాడు.



పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన వృద్ధ దంపతులు

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

దుమ్ముగూడెం జనవరి 6: మండల సరిహద్దు ఛత్తీస్‌గఢ్ మారాయిగూడేనికి చెందిన సోడి రాంబాబు(35) రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. శుక్రవారం సీజీ మారాయిగూడెం పాఠశాల సమీప ప్రధాన రహదారిపై నడిచి వెళుతున్నాడు. ఈక్రమంలో సోదరుడి వరుసయ్యే ఓ వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళ్తూ అతడిని బలంగా ఢీకొట్టాడు.తీవ్రగాయాలైన రాంబాబును భద్రాచలం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు.



వెంకటేష్ మృతదేహం

రిజర్వ్ గ్రూప్ జవాను ఆత్మహత్య

దుమ్ముగూడెం జనవరి 6: మండల సరిహద్దు ఛత్తీస్‌గఢ్ మారాయిగూడెం పోలీస్‌స్టేషన్‌లో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గ్రూప్ జవానుగా పనిచేస్తున్న సవలం వెంకటేష్(43) శుక్రవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. తన వసతి గృహంలో ఉరి వేసుకున్నాడు. అతడి స్వగ్రామం గొల్లపల్లి అని తెలుస్తోంది. ఇతడికి ఇద్దరు భార్యలున్నారని సమాచారం. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు.

నిర్లక్ష్యానికి మూల్యం చెల్లించారు

- జూలూరుపాడు ఈవోఆర్డీ సహా ఇద్దరిపై బదిలీ వేటు
- పంచాయతీల్లో నిధుల దుర్వినియోగంపై చర్యలు
- అస్తవ్యస్తంగా రికార్డులు, చెక్కు, క్యాష్ పుస్తకాల నిర్వహణ

జూలూరుపాడు, జనవరి6: పంచాయతీ నిధులను ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి దుర్వినియోగం చేయటంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. జూలూరుపాడు ఈవోఆర్డీ, ఇన్‌చార్జీ ఎంపీడీవో బి.భారతి, పడమట నర్సాపురం కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న ఎల్.శంకర్, కాకర్ల కార్యదర్శి యాకూబ్‌ఆలీని బదిలీ చేశారు. నిధులను ఖర్చు చేసినప్పటికీ వాటికి సంబంధించిన రికార్డులు, చెక్కుల నిర్వాహణ సక్రమంగా లేకపోవడంతో ఈ చర్యలు తీసుకున్నారు. జూలూరుపాడు మండలంలోని బేతాళపాడు పంచాయతీలో పనులను చేపట్టకుండానే సర్పంచ్ బాణోత్ అనిత, అప్పటి పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ నిధులు దుర్వినియోగం చేశారని కొన్ని నెలల క్రితం గ్రామస్తులు కొందరు జిల్లా కలెక్టర్, డీపీవోలకు ఫిర్యాదు చేశారు. బేతాళపాడు పంచాయతీలో అధికారులు విచారణ నిర్వహించి, గత ఏడాది సెప్టెంబరు 1న రాధాకృష్ణను సస్పెండ్ చేస్తూ డీపీవో ఉత్తర్వులు జారీ చేశారు. సర్పంచ్ అనిత చెక్ పవర్‌ను రద్దు చేశారు. తరువాత పాపకొల్లు పంచాయతీలో నిధులను సర్పంచ్, ఇన్‌చార్జీ పంచాయతీ కార్యదర్శులుగా పని చేసిన ఈవోఆర్డీ, ఇన్‌చార్జీ ఎంపీడీవో బి.భారతి, కార్యదర్శులు ఎల్.శంకర్, యాకూబ్‌ఆలీ కలిసి దుర్వినియోగం చేసారని ఆరోపిస్తూ ఆగష్టు నెలలో కొంతమంది గ్రామస్తులు, వార్డు నెంబర్లు కలెక్టర్‌కు, డీపీవోకు ఫిర్యాదు చేశారు. దొంగ బిల్లులతో నిధులను కాజేశారనే అభియోగంపై పాపకొల్లు సర్పంచ్ హనుమా చెక్కుపవర్‌ను రద్దు చేశారు. ఈ పంచాయతీకి సంబంధించి నిధులను ఖర్చు చేసినప్పటికి ఇన్‌చార్జీ కార్యదర్శులుగా పని చేసిన సదరు సిబ్బంది చెక్కు, క్యాష్ పుస్తకాలలో సక్రమంగా వివరాలను నమోదు చేయకపోవడంతో పాటు, రికార్డుల నిర్వాహణ కూడా సక్రమంగా లేదని గుర్తించారు.ఆ తరువాత కొమ్ముగూడెం పంచాయతీలో కూడా నిధులు దుర్వినియోగం అయ్యాయని ఫిర్యాదులు అందడంతో విచారణ జరుపుతున్నారు.రికార్డుల నిర్వాహణ, చెక్కు, క్యాష్ పుస్తకాల నిర్వాహణ సక్రమంగా లేకపోవడంతో ముగ్గురు సిబ్బందిపై బదిలీ వేటు వేశారు. ఏకకాలంలో ఒకే కార్యాలయంలో పని చేస్తున్న ముగ్గురు సిబ్బందిని అధికారులు బదిలీ చేయటం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.



జూలూరుపాడులో మండల పరిషత్ కార్యాలయం



బదిలీ వేటుపడిన ఈవోఆర్డీ భారతి, కార్యదర్శులు శంకర్, యాకూబ్‌ఆలీ

చర్యల్లో భాగంగానే బదిలీ

ఆశాలత, జిల్లా పంచాయతీ అధికారి

పాపకొల్లు పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపాం. ఈవోఆర్డీ, పాపకొల్లు పంచాయతీకి ఇన్‌చార్జ్ కార్యదర్శులుగా పని చేసిన శంకర్, యాకూబ్ ఆలీలు రికార్డులు, క్యాష్, చెక్కు పుస్తకాలలో వివరాలను సక్రమంగా నమోదు చేయలేదు. వారిని బదిలీ చేశాం. రెండు, మూడు రోజుల్లో వారి స్థానాలలో కొత్తవారిని నియమిస్తాం. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నాం. విధినిర్వహణలో అలసత్వం ప్రదర్శించినా, అవినీతికి పాల్పడినా చర్యలు తప్పవు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఉల్లాసంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..



● భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	03
వందగదుల సదనం	62	09
శ్రీరామ సదనం	18	06
టీటీడీ సదనం	26	05
సౌమిత్రి సదనం	30	07

తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

సంప్రదించండి..

దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20



● జమలాపురం వెంకన్న

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	06

నిత్య పూజలు

- *తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.*
- *5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.*
- *6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.*
- *ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.*
- *7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.*
- *10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.*
- *సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.*

సంప్రదించాల్సిన నెం: 08749-279855 ● ఈవో రమణమూర్తి: 9491000705 ● ప్రధానార్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 9989507300

'ఆంధ్రజ్యోతి - ఏబీఎన్'

ముత్యాల ముగ్గుల పోటీలు నేడు

పాల్వంచ, ఖమ్మం.. రెండు కేంద్రాల్లో నిర్వహణ



కొత్తగూడెం కలెక్టరేట్/ఖమ్మం సాంస్కృతికం, జనవరి 6: ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు... టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు.. ముత్యాల ముగ్గుల పోటీలు ఆదివారం జరగనున్నాయి. ఇరుజిల్లాల్లో రెండు కేంద్రాల్లో ఈ పోటీలు జరుగుతాయి. భద్రాద్రి కొత్తగూడేనికి సంబంధించి పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో పోటీలు జరగనుండగా... అనుబోస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ సహకారం అందిస్తోంది. ఖమ్మం జిల్లాకు సంబంధించి ఖమ్మం నగరంలోని రిక్కాబజార్ హైస్కూల్ ఆవరణలో జరిగే పోటీలకు ఖమ్మంలోని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ యాజమాన్యం సహకారం అందిస్తోంది. రెండు కేంద్రాల్లోనూ ఉదయం 9నుంచి 11గంటల వరకు ఈ పోటీలు జరుగుతాయి. ఆసక్తి ఉన్న మహిళలు పేర్లునమోదు చేసుకునేందుకు భద్రాద్రి కొత్తగూడెం వారు 9246907418, 9985401698, ఖమ్మం జిల్లా వారు 9985411349, 9985410618 నెంబర్లలో సంప్రదించవచ్చు.

18న వైరాలో ఉమ్మడిజిల్లాలస్థాయి

నృత్య పోటీలు

వైరా, జనవరి 6: ఎన్టీఆర్ 22వ వర్ధంతి సందర్భంగా తెలుగుయువత ఆధ్వర్యంలో 18న ఖమ్మంజిల్లా వైరాలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయిలో నృత్యపోటీలు నిర్వహిస్తున్నామని టీడీపీ, తెలుగుయువత నాయకులు తెలిపారు. వైరాలోని గాంధీచౌక్‌లో 18వతేదీ సాయంత్రం ఐదుగంటలకు నృత్యపోటీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ప్రథమ బహుమతి రూ.5116, ద్వితీయ రూ.4116, తృతీయ రూ.3116లతోపాటు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఆసక్తిగల కళాకారులు ఈనెల 17వతేదీ నాటికి 90326213755, 934667974, 9705314298, 9949913755, 8179122779కు ఎంట్రీలు పంపించాలని సూచించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చెరుకూరి చలపతిరావు, పట్టణ కార్యదర్శి కిలారి సురేందర్, తెలుగుయువత అధ్యక్ష, కార్యదర్శులు రాయల నారాయణరావు, వినోద్ పాల్గొన్నారు.

దసరా మండపంలో

రామయ్యకు రాపత్తు సేవ



రాపత్తుసేవ నిర్వహిస్తున్న దృశ్యం

భద్రాచలం, జనవరి 6: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామికి శనివారం దసరా మండపంలో రాపత్తుసేవ నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా స్వామివారికి రాపత్తు ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో దసరా మండపంలో స్వామివారికి రాపత్తు సేవ సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సమయంలో రామయ్యకు ప్రత్యేక పూజలు, ప్రసాద నివేదన చేశారు. అంతకు ముందు స్వామి వారిని మేళతాళాలు, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య దసరా మండపానికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు పొడిచేటి జగన్నాధాచార్యులు, వైద్య ఆరోగ్యశాఖ విశ్రాంత రీజినల్ డైరెక్టర్ డా. ఎస్.ఎల్. కాంతారావు, ఎస్ఎన్‌వీ రామారావు, స్థానిక ప్రముఖ వైద్యులు డా.సుబ్బరాజు, డా. శ్రీధర్ వర్మ తదితరులు పాల్గొన్నారు. కాగా ఆదివారం నాడు చిత్రకూట మండపంలో రాపత్తు సేవ నిర్వహించనున్నారు.

ముక్కోటి ఆదాయం రూ.40.29 లక్షలు


భద్రాచలం, జనవరి 6: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వైకుంఠ ఏకాదశి మహోత్సవ ఆదాయం రూ.40,29,680 సమకూరింది.. 2016-17 లో రూ.33,26,595 రాగా, ఈ ఏడాది రూ.7,03,085 ఆదాయం అదనంగా వచ్చింది. దేవస్థానం ఆధ్వర్యంలో గత ఏడాది డిసెంబరు 19 నుంచి ఈ నెల 8 వరకు అధ్యయనోత్సవాలు నిర్వహి స్తున్నారు. గత ఏడాది డిసెంబరు 28న తెప్పోత్సవం, 29న ఉత్తర ద్వార దర్శనం నిర్వహించారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన ముక్కోటికి విక్రయించిన టికెట్ల విలువ రూ.21,52,250. రూ.1000 టికెట్లు 1100 విక్రయించడం ద్వారా రూ.11 లక్షలు, రూ.500 విలువ గల 1843 టికెట్ల విక్రయం ద్వారా రూ.9,21,500 రూ.250 విలువ గల 523 టికెట్ల విక్రయం ద్వారా రూ.1,30,750 ఆదాయం సమకూరింది. డిసెంబరు 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.18,77,430 ఆదాయం వచ్చింది. గత ఏడాది మీద ఈ ఏడాది రూ.1000 విలువ గల టికెట్లు 300 అధికంగా విక్రయించడం, ప్రసాదాల ధరలు పెంచడంతో ఆదాయం పెరిగింది.


ఇది భీముడి అడుగు గుర్తుగా స్థానికులు చెబుతుంటారు

టీఎల్‌పేటలో.. పాండవుల ఆనవాళ్లు

ఏన్కూరు, జనవరి 6: పాండవులు నడయాడినట్లుగా చెపుతున్న ఆనవాళ్లు ఏన్కూరు మండల పరిధిలోని తూతక లింగన్నపేట అడవిలో కనిపిస్తున్నాయి. టీఎల్‌పేట, కేసుపల్లి సమీపంలోని గుట్టల్లో పాండవులు సంచరించినట్లుగా స్థానికులు చెబుతుంటారు. పాండవుల్లో ఒకరైన భీముడు అడుగులు వేసిన ప్రదేశాల్లో గుంతలు పడ్డట్లుగా చెబుతుంటారు. ఒక గుంతలో ఎప్పుడూ నీళ్లు ఉంటాయి. ఏకాలంలో చూసినా అందులో నీళ్లుండటం ఆశ్చర్యం కలిగిస్తోందని గ్రామస్తులు అంటున్నారు. అదేవిధంగా.. భీముడు అడుగు వేసిన దగ్గరలోనే రథచక్రాలు వెళ్లినట్లుగా బండలపై గీతల గుర్తులు కనిపిస్తుంటాయి. వీటికితోడు రాళ్లపై గుర్రపుకాళ్లగిట్టల గుర్తులు అగుపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. గుర్తులే కేసుపల్లి అడవిలో ఉన్నాయి. ఈ అటవీప్రాంతానికి సైతం భీముడు వచ్చినట్టుగా స్థానికులు భావిస్తుంటారు. వనభోజనాల సమయాల్లో అక్కడ పాండవుల స్వరూపాలుగా భావించే ఐదురాళ్లకు సున్నాలు వేసి పసుపు, కుంకుమలు చల్లి పూజలు చేయటం ఆనవాయితీగా వస్తోంది. తెల్లగా వింతఆకారంలో ఉన్న రాయి కూడా కనిపిస్తుంది. చారిత్రక పరిశోధకులు ఈ ప్రాంతాన్ని సందర్శించి, వీటిపై సమగ్ర పరిశీలన చేయాలని స్థానికులు కోరుతున్నారు.


పాండవులుగా భావించి పూజలు చేసిన గ్రామస్థులు


వింత ఆకారంలో ఉన్న తెల్ల రాయి

చారిత్రక వైభవం

రామయ్య రాజసం.. పాండవుల వనవాసం.. కాకతీయుల ఘనత.. ఇలా, అలనాటి చారిత్రక వైభవాలను కళ్లకు కట్టే ఆనవాళ్లు ఎన్నో మన చుట్టూ ఉన్నాయి. నాటి రాజనీతి, పాలనా తీరును అర్థం చేయించే తార్కాణాలెన్నో వందల ఏళ్లుగా దర్శనం ఇస్తూనే ఉన్నాయి. అయితే.. మనకు వారసత్వంగా వచ్చిన ఈ సంపదను పరిరక్షించడంలో అలసత్వం వహిస్తున్నారన్నది కాదనలేని సత్యం. ఫలితంగా.. ఎంతో విలువైన చారిత్రక వైభవం మెల్లమెల్లగా శిథిలమైపోతోంది...

- **ఇరు జిల్లాల్లో అంతులేని చారిత్రక సంపద**
- **గతం ఘనతను చాటిచెప్పే సజీవ సాక్ష్యాలు ఎన్నో..**
- **ఆలనాపాలనా లేక శిథిలమవుతున్న ఆనవాళ్లు**
- **అధికారులు పట్టించుకుంటేనే పదిలం**

చంద్రుగొండ, జనవరి 6 : కాకతీయుల కాలం నాటి చారిత్రక సంపద కనుమరుగవుతోంది. గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపడుతుండడం.. పర్యాటక శాఖాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వంటి కారణాలతో పురాతన కట్టడాలు శిథిలమవుతున్నాయి. చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు గ్రామ శివారులో కనిగిరి గుట్టలపై ఉన్న ఈ చారిత్రక ఆనవాళ్లు.. చరిత్రలో కలిసిపోతున్నాయి.


శిథిలమైన పానపట్టం

చంద్రుగొండకు 10కి.మీ. దూరంలో..

మండల కేంద్రానికి 10కిలో మీటర్ల దూరంలో కనిగిరి గుట్టలున్నాయి. ఈ గుట్టలు జూలూరుపాడు, కల్లూరు మండలాలకు అనుసంధానంగా విస్తరించి ఉన్నాయి. ఈ గుట్టను పల్లెల బావిగా పిలుస్తుంటారు. అప్పట్లో ప్రతాప రుద్రుడి సైనిక స్థావరాలు ఇక్కడే ఉండేవని చెబుతుంటారు. కాకతీయ రాజులు శత్రువు నుంచి రక్షణ కోసం ఎత్తయిన గుట్టలను ఎంపికచేసి, సొరంగాల ద్వారా రహస్య కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్టు ఇక్కడ ఆనవాళ్లు చెబుతున్నాయి. ఈ గుట్టల నుంచి కాకతీయుల రాజధాని ఓరుగల్లుకు సొరంగ మార్గం ఉన్నట్టు చెప్పుకుంటారు. అప్పటి కట్టడాలకు సంబంధించిన పలు ఆనవాళ్లు ఇక్కడ కనిపిస్తాయి. రెండు గుట్టల చుట్టూ రాతితో నిర్మించిన పలు ప్రాకారాలు, నివాస స్థావరాలు, రాతి పలకలపై వివిధ భంగిమల్లో చెక్కిన చిత్రాలు కనిపిస్తున్నాయి. గుట్టల కింది భాగంలో ఒక చెరువు ఉన్నట్టు, ఈ ప్రాంతంలో ఒక గ్రామం కూడా ఉన్నట్టు స్పష్టమవుతోంది. ఇంకా.. రథచక్రాలు, విసురు రాళ్లు, రోకలి, రోళ్లు, శిథిలమైన చిన్న చిన్న ఆలయాలు కనిపిస్తున్నాయి. ఒకే శిలపై చెక్కిన హస్తాల వీరభద్రుడి విగ్రహం ఉంది. ప్రత్యర్థి వర్గం దాడిచేసినపుడు తప్పించుకునేందుకు గుట్ట నుంచి ఆలయాల వరకు సొరంగ మార్గం ద్వారా రక్షణ చర్యలు చేపట్టినట్టు అక్కడి ఆనవాళ్ల ద్వారా తెలుస్తోంది. గుట్టపై శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాలు శిథిలమై ఉన్నాయి.

నిధుల కోసం తవ్వకాలు..

గతంలో కాకతీయ సొరంగ మార్గాల ద్వారా బంగారం దాచారని కొందరి నమ్మకం. ప్రస్తుతం వాటి అన్వేషణ కోసం తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. వరంగల్, హైదరాబాద్ లాంటి ప్రాంతాల నుంచి కొందరు అధునాతన పరికరాలతో రాత్రి సమయాల్లో గుట్టపైకి వస్తుంటారు. గుప్త నిధుల కోసం గుట్టలపై పలు చోట్ల క్షుద్ర పూజలు చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటి వరకు నిధులు దొరికిన సంఘటనలు లేకున్నా... అన్వేషణ కోసం భారీగా తవ్వకాలు చేపట్టిన ఆనవాళ్లు మాత్రం ఉన్నాయి.

మొదలు కాని కల్లూరు రోడ్డు..

బెండాలపాడు గ్రామం నుంచి గుట్టల మీదుగా కల్లూరుకు రోడ్డు నిర్మిస్తామని ఇటీవల బెండాలపాడును సందర్శించిన సందర్భంగా మంత్రి తుమ్మల హామీనిచ్చారు. ఈ క్రమంలో ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో సర్వే కూడా నిర్వహించారు. కానీ.. నిర్మాణం చేపట్టలేదు. ఈ గుట్టపై ప్రతీ ఏడాది శివరాత్రి సమయంలో వీరభద్రుడికి కన్నుల పండువగా కల్యాణం నిర్వహిస్తుంటారు. ఇప్పటికైనా.. సంబంధిత శాఖాధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని, కాకతీయుల చరిత్రను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.


గోడలపై శృంగార భంగిమ చిత్రాలు


బెండాలపాడు శివారులోని కనగిరి గుట్టలు

పువ్వాడ ప్రీమియర్‌లీగ్ జెర్సీల ఆవిష్కరణ


జెర్సీలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఖమ్మం స్పోర్ట్స్, జనవరి 6: జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 9వ తేదీ నుంచి 17వరకు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరగనున్న పువ్వాడ ప్రీమియర్‌లీగ్ టీ-20 డేనైట్ క్రికెట్ పోటీల జెర్సీలను శనివారం స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఏసీపీ గణేష్, డిప్యూటీమేయర్ బత్తుల మురళీ ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. కార్యక్రమంలో టోర్నీలో పాల్గొనే 12జట్టు కెప్టెన్ల సమక్షంలో పోటీల డ్రా తీశారు. కార్యక్రమంలో హెచ్‌సీఏ జిల్లా కో-ఆర్డినేటర్ ఎండీ మసూద్, కార్పొరేటర్లు పగడాలనాగరాజు, కమర్తపుమురళి, చావా నారాయణరావు, వలరాజు, టీఆర్ఎస్ నాయులు బుర్రి వినయ్, జస్వంత్, చింతనిప్పు కృష్ణ చైతన్య, మెగామాస్టర్ స్పోర్ట్స్ ఫౌండేషన్ సభ్యులు ఫారుక్, మమ్ము, సందీప్, రాము, నాగేష్ పాల్గొన్నారు.


రాళ్లతో నిర్మించిన మెట్లు


కూసుమంచి శివాలయం ఆవరణలోని శిలాశాసనం

సండే స్పెషల్

గణపేశ్వరాలయంలో శిలా శాసనాలు



కూసుమంచి: కూసుమంచి గణపేశ్వరాలయంలో కాకతీయులు రాళ్లపై పురాతనమైన శాసనాలు చెక్కారు. ఆలయంలోని ఈశాన్య దిశలో నవగ్రహ మండపానికి దగ్గరలో నాలుగు పలకలుగా ఉన్న రెండు శాసన స్తంభాలు ఉన్నాయి. దేవాలయం శుభ్రం చేస్తున్న క్రమంలో లభించాయి. వీటిని మళ్లీ నిలబెట్టారు. ఈ శాసనంపై గణపతిదేవుడు, శివలింగం, ఆవుదూడ, సూర్యచంద్రులు, గరత్మంతుడు వంటి బొమ్మలున్నాయి. కాకతీయుల శాసనాలు చాలావరకు దాన శాసనాలే. దేవాలయాలలోని ధూపదీప నైవేద్యాల నిర్వహణకు, దైవసంబంధిత పండుగలకు, వేడుకగా చేయాల్సిన పనులకు దేవాలయానికి కావలిసిన మానవ వనరులకు అంటే.. పూజారి, ఆలయాన్ని శుభ్రపరిచేవారికి సంగీత విద్వాంసులకు కొంత భూమిని దేవాలయ ఆస్తిగా తీసిపెట్టేవారు. దానిపై వచ్చే ఆదాయాన్ని ఉపయోగించుకునేందుకు ఒప్పంద పత్రాలుగా.. ఈ శాసనాలు వేయించినట్లు తెలుస్తోంది. శాసన పరిభాషలో ప్రధానంగా ఆచంద్రార్కం, చంద్రార్కస్థాయిగా, ఆదిత్య చంద్రులు కలియనంతకాలం, శశులు కలియనంత కాలం వంటి పదబంధాలు కనిపిస్తాయని అధ్యయనకారులు చెబుతుంటారు.

రామ, లక్ష్మణ స్తంభాలు



భద్రాద్రిలో.. రామలక్ష్మణ స్తంభాలు

- **భద్రాద్రి రామాలయంలో నేటికీ చెక్కు చెదరని శిలా శాసనాలు**
- **తూము నృసింహదాసు హయాంలో మలిరూపు**

భద్రాచలం: భద్రాచల రామక్షేత్రంలోని ఆలయ ప్రాంగణంలో పరిశీలిస్తే.. ప్రాచీన తెలుగు భాషలోని శిలాశాసనాలు దర్శనమిస్తాయి. ఆలయం తూర్పు మెట్ల వైపు భద్రుని కోవెల వెనుక భాగంలో ఈ రెండు స్తంభాలు ఉంటాయి. భద్రాద్రి ఆలయ సేవలు, నిర్వహణ సంబంధమైన అనేక విషయాల గురించి తెలిపే ఈ శాసనాలను రామదాసు చెక్కించగా.., అవి దుండగుల బారినపడి ధ్వంసమయ్యాయి. కాగా.. తూము నృసింహదాసు నాటి నిజాం ప్రభువు నాసిరుద్ధౌలా అనుమతితో ఆ శాసనాలను తిరిగి చెక్కించారు. ఈ శాసనాలు ప్రతీ స్తంభానికి నాలుగు వైపులా చెక్కబడి ఉన్నాయి. ఈ రెండు స్తంభాలకు రామలక్ష్మణ స్తంభాలని నామకరణం చేశారు.

ప్రాచీన తెలుగులో..

ఈ శిలా శాసనాల మీద ఎంతో ప్రాచీనమైన తెలుగు భాష ఉండటంతో నేటి తరానికి అర్థం కాని పరిస్థితి. కాగా ఈ రెండు స్తంభాల్లో సుమారు 15 పంక్తులు భూ భాగంలోకి వెళ్లినట్లు నాటితరం వారు చెబుతుంటారు. రామస్తంభంలో రామచంద్రునికి భూములు ఏయే ప్రాంతాల్లోఉన్నాయి? ఎవరి ఆధీనంలోఉన్నాయి? అనేటువంటి వివరాలు ఉన్నాయి. లక్ష్మణ స్తంభంలో ప్రతీరోజు సుప్రభాత సేవ నుంచి పవళింపు సేవ వరకు జరిగే సేవల గురించి లిఖించి ఉన్నాయి. అలాగే.. స్వామి వారికి నివేదించే కృత పొంగలి, చెక్కర పొంగలి, పులిహోర, దద్దోజనం తదితర నివేదనల గురించి, వాటికి సరిపడే దిట్టం గురించి ఆ శాసనాల్లో ఉంది. అదేవిధంగా.. జ్యేష్టాభిషేకం, శ్రావణమాసంలో గోకులాష్టమి, ఉట్ల పండుగ, జగన్మోహిని అలంకారం, ధనుర్మాసంలో అధ్యయనోత్సవాలు, మాఘమాసంలో సహస్రఘటాభిషేకం, ఫాల్గుణమాసంలో డోలోత్సవం, రామయ్యను పెళ్లికుమారుడిని చేయడం తదితర ఉత్సవ వివరాలు సైతం ఉన్నాయి. ఇంకా.. శ్రీవారి సన్నిధిలో ఉండాల్సిన గుర్రాలు, ఏనుగుల గురించి, పని వారు, హరిదాసులు, దేవస్థానం సిబ్బంది గురించి కూడా పేర్కొన్నారు. భద్రాద్రి రామయ్యను దర్శించుకోవడానికి వచ్చే ప్రతీ భక్తుడు తప్పనిసరిగా ఆలయ ప్రాంగణంలోని తూర్పు మెట్లవైపు ఉన్న రామలక్ష్మణ స్తంభాలను దర్శించుకుంటూ ఉంటారు. ఈ సమయంలో ఆనాటి తరం వారు తమ పిల్లలకు, బంధువులకు రామలక్ష్మణ స్తంభాల ప్రాశస్త్యం వివరిస్తూ ఉంటారు.

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హోమ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హోమ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి..
1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాత్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్నంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పుధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంధ సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్స్‌ఫైబర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

SSC CGL TIER-II *MODEL PAPER*

(నిన్నటి స్టడీ తరువాయి)

ENGLISH LANGUAGE AND COMPREHENSION

Directions (41-60): A sentence has been given in Active/Passive Voice. Out of the four alternatives suggested below, select the one which best expresses the same sentence in Passive/Active Voice.

41. India is evolving a new plan to control her population.
(A) A new plan is evolved by India to control her population.
(B) A new plan has been evolved by India to control her population.
(C) A new plan was being evolved to control her population by India.
(D) A new plan is being evolved by India to control her population.

42. We found the lock broken last night.
(A) The lock was found by us breaking last night.
(B) The lock was found broken last night.
(C) The lock was broken by us last night.
(D) The broken lock we found last night.

43. They should shoot the traitor dead.
(A) The traitor should be shot at by them.
(B) The traitor should be shot them.
(C) The traitor should be shot dead .
(D) The traitor is shot by them.

44. Who inaugurated the fair?
(A) The fair was inaugurated by whom?
(B) The fair is inaugurated by who ?
(C) By whom was the fair inaugurated?
(D) By who was the fair inaugurated?

45. When he left school, the textbooks were put aside by him and were never reopened.
(A) After he left school, he put aside his textbooks and they were never reopened
(B) He put aside his textbooks when he left school and never reopened them.
(C) He put aside his textbooks when he left school and were never reopened by him.
(D) He put aside his textbooks as he left school and never reopened.

46. A selfish person foists all his problems on unfortunate friend.
(A) All the problems are foisted by a person on his unfortunate friend.
(B) Foisted on his unfortunate friend the problems of a selfish person.
(C) All his problems are foisted unfortunate friend by a selfish.
(D) All the problems are foisted unfortunate friend by a selfish person.

47. End the war now!
(A) Now must the war be ended.
(B) The war must be ended now.
(C) You must end the war now.
(D) Must the war be ended now.

48. I was constantly being asked for money.
(A) I was constantly asking for money.
(B) They constantly asked for money.
(C) I constantly asked them for money.
(D) They were constantly asking for money.

49. How much a month are you paid?
(A) How much a month do you pay.
(B) In a month how much do you pay.
(C) How much a month do they pay you.
(D) How much a month do you pay them.

50. Someone saw him stealing.
(A) He was seen stealing by someone.
(B) He was seen stealing.
(C) He was seen by one when he is stealing.
(D) He is seen by someone stealing

51. This unexpected news made me numb.
(A) I was made numb by the unexpected news.
(B) I am made numb by the unexpected news.
(C) I have made numb by the unexpected news.
(D) I had been made numb by the unexpected news.

52. The students are rehearsing the play.
(A) The play is being rehearsed by the students.
(B) The play was being rehearsed by the students.
(C) The play is rehearsed by the students.
(D)The play is been rehearsed by the students.

53. The agent had disclosed the secret before it was evening.
(A) The secret was disclosed by the agent before it was evening.
(B) The secret had disclosed by the agent before it had been evening.
(C) The secret had been disclosed by the agent before it was evening.
(D) The secret was disclosed by the agent before it had been evening.

54. Surely the lost child must have been found by now.
(A) Surely must have found the lost child by now.
(B) Surely some one must have found the lost child by now.
(C) Surely now must have found the lost child.
(D) Now must have found the lost child surely.

55. Why did he deprive you of the membership?
(A) Why you were deprived of the membership
(B) Why were you deprived of his membership by him
(C) Why was he deprived of his membership
(D)Why were you deprived of the membership by him.

56. The news has been brought to us by him.
(A) He brought us the news.
(B) He has brought us the news.
(C) He was brought the news to us.
(D) We brought the news to him.

57. The people couldn't move me to the hospital and the doctor operated on me at home.
(A) I couldn't be moved to the hospital and was operated on at home.
(B) I couldn't be moved to the hospital and I had to be operated on at home.
(C) I couldn't be moved to the hospital and I was operated on at home by the doctor.
(D) I couldn't be moved to the hospital by the people and operated on at home.

58. Not a word was spoken by the criminal in self-defence.
(A) The criminal spoke not a word in self-defence
(B) The criminal in self-defence spoke no word.
(C)The criminal did not speak a word in selfdefence.
(D)The criminal spoke in self-defence not a word.

59. They have made a film based on this novel.
(A) A film was based on this novel and made.
(B) A film have been made based on this novel. (C) A film, based on this novel, has been made.
(D) A film has been based and made on this novel.

60. They must keep their word.
(A) Word must kept.
(B) Word must be kept.
(C) Word must keep.
(D) Word must be kept by one.

Directions (61-85): It the following passage, some of the words have been left out. First read the passage over and try to understand what it

Cloze test 1

India and 25 other countries agreed to the Copenhagen Accord even as other developing countries accepted it as an irreversible decision later. The Accord came out of....(61).... bargaining lasting almost 20 hours among....(62)... .of governments of some of then most....(63)... countries of the world. At....(64)....of the day on Saturday, India....(65)....to have given ground on some....(66)....but blocked intrusion on other red lines. It had become....(67)....within the first week of the ....(68)....that the best even the four emerging and. . . . (69) . . . . economies of the developing world were going to do was to defend the....(70)...economic resource sharing regimes.

61. (A) difficult (B) hard
(C) easy (D) early
62. (A) rulers (B) kings
(C) heads (D) chiefs
63. (A) influential (B) corrupted
(C) useless (D) beautiful
64. (A) middle (B) evening
(C) night (D) end
65. (A) proved (B) appeared
(C) viewed (D) cleared
66. (A) materials (B) thoughts
(C) issues (D) discussions
67. (A) evident (B) ambiguous
(C) vague (D) indecisive
68. (A) accord (B) talks
(C) issues (D) thoughts
69. (A) economic (B) political
(C) powerful (D) praiseworthy
70. (A) expected (B) existing
(C) resultant (D) consequential

Cloze test 2

The inevitable effect of mechanical production is uniformity, and although uniformity may lead to monotony, it need not lack beauty. In fact, modern improvement in popular....(71)....is mainly the result of better design ....(72).... standardised, goods; and the average ....(73)....is buying better designed goods, because those goods are....(74)...., because the problem of taste has been . .. .(75). .. .for him. Good taste is not always....(76)....and most people manage to get,...(77)....without it. It is fortunate, therefore, that so many of the....(78)....of life are now chosen for us by....(79).... Even among luxuries, the margin for....(80)....taste is constantly being reduced.

71. (A) craft (B) technology
(C) ideas (D) taste
72. (A) on (B) of
(C) in (D) for
73. (A) shopper (B) client
(C) man (D) businessmen
74. (A) gaudy (B) accessible
(C) reliable (D) durable
75. (A) tackled (B) simplified
(C) resolved (D) solved
76. (A) genuine (B) laboured
(C) impulsive (D) inborn
77. (A) ahead (B) along
(C) through (D) around
78. (A) amenities (B) comforts
(C) luxuries (D) necessities
79 (A) connoisseurs (B) artists
(C) experts (D) scientists
80. (A) local (B) particular
(C) impersonal (D) personal

Cloze test 3

One of the major causes of the fai lure of...(81)....countries on the economic front istheir....(82)....to evolve a judicious mixture of....(83)....substitution and export promotion. Today, Bambia ....(84)....on imports after its independence 20 years ....(85)....

81. (A) advanced (B) advancing
(C) developed (D) developing
82. (A) handicap (B) disadvantage
(C) inability (D) incapacity
83. (A) import (B) export
(C)scientific (D) invention
84. (A) banked (B) traded
(C) carried (D) expected
85. (A) since (B) ago
(C) earlier (D) back

KEY		53. C	60. B	67. A	74. C	81. D
41. D	47. B	54. B	61. A	68. B	75. A	82. C
42. B	48. D	55. D	62. C	69. C	76. D	83. A
43. C	49. C	56. B	63. A	70. B	77. B	84. C
44. C	50. A	57. C	64. D	71. B	78. C	85. B
45. B	51. A	58. A	65. B	72. B	79. C	
46. A	52. A	59. C	66. C	73. A	80. D	

పై ప్రశ్నపత్రాన్ని 'నంద్యాల అకాడమి' నిపుణుల బృందం రూపొందించింది.

(మిగతా రేపటి స్టడీలో)

అడ్మిషన్స్

జెఎన్‌టియు అనంతపురం

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ(జెన్‌టియు) అనంతపురం 2017-18 సంవత్సరానికి పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

◆ పిహెచ్‌డి, ఎంఫిల్, ఎంఎస్(రీసెర్చ్)

విభాగాలు: ఇంజనీరింగ్, సైన్సెస్, మేనేజ్‌మెంట్, హ్యూమానిటీస్

అర్హత: సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పీజీ ఉత్తీర్ణత.

ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా. యుజిసి/సిఎస్ఐఆర్/జెఆర్ఎఫ్/నెట్/స్లెట్/గేట్/జీప్యాట్/ఎంఫిల్ ఉన్నవారికి ప్రవేశ పరీక్ష నుంచి మినహాయింపు ఇస్తారు.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 ఫిబ్రవరి 1

వెబ్‌సైట్: http://jntua.ac.in/

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు. **విభాగాలు:** మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్ప్చర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్.

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. **చివరి తేదీ:** 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084. **చిరునామా:** Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075

వెబ్‌సైట్: www.ccrtindia.gov.in

అవీ..ఇవీ

గుర్తింపు సంఘం ఇచ్చిన హామీలు ఏమాయే..?

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి నరసింహారావు

ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం: తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గెలుపునకు ప్రధాన కారణమైన కారుణ్య నియామకాలు ఇప్పటి వరకు చేపట్టలేదని సింగరేణి ఎన్నికల సంద ర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీలు అమలుకాలేదని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మందా నరసింహారావు శనివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. సిఎంఓ కార్యాలయం నుంచి ప్రిన్సిపల్ సెక్రటరీ గత ఏడాది అక్టోబర్ 12వ తేదీన ఇచ్చిన ఆదేశాల్లో ప్రధానమైన కారుణ్య నియామకాల అమలు, వడ్డీలేని రూ.10లక్షల రుణం, పేర్ల మార్పిడి, కొత్త బొగ్గుబావుల ప్రారంభం వంటి ప్రధాన అంశాలు నెరవే ర్చడంలేదని ఆరోపించారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు పూర్తయి మూడు నెలలు కావస్తున్న సింగరేణి యాజమాన్యం ఇప్పటి వరకు ఎందుకు అమలు చేయడంలేదని అన్నారు. కారుణ్య నియామకాల వాగ్ధానాలు ఇచ్చినా వాటి అమలులో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. కార్మికుల స్థితిగతులు తెలుసుకోవడంలో గుర్తింపు సంఘం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు జట్టు ఎంపిక



ఎంపికైన జిల్లా ఎక్సైజ్ జట్టు

పాల్వంచ, జనవరి6: హైదరాబాద్‌లో ఈనెల 8,9 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనే ఎక్సైజ్ శాఖ ఉమ్మడి జిల్లాల జట్టును శనివారం పాల్వంచలో ఎంపిక చేసారు. ఖమ్మం డిప్యూటీ కమీషనర్ అంజన్‌కుమార్ ఆదేశం మేరకు పాల్వంచ లోని వర్కర్స్ రిక్రియేషన్ క్లబ్ గ్రౌండ్ ఆవరణలో డీటీఎఫ్ సీఐ శ్రీనివాసరావు పర్య వేక్షణలో ఈ ఎంపికలు జరిగాయి. రెండు జిల్లాలనుంచి వచ్చిన ఎక్సైజ్ సిబ్బందికి పోటీలు నిర్వహించి వారిలోని ప్రతిభ ఆధారంగా క్రీడాకారులను ఎంపిక చేసారు. కిన్నెరసాని స్పోర్ట్స్ ఉపాధ్యాయులు డాక్టర్ వీరానాయక్, హిజ్కియారాజ్ నేతృత్వంలో ఎంపికలు నిర్వహించారు. జిల్లా జట్టులో ఆడే క్రీడాకారులు కెప్టెన్ కే శ్రీనివాసరావు(పాల్వంచ), గోపి, రామారావు, రవి, (ఖమ్మం), ముత్తయ్య, నరేష్ (పాల్వంచ), రజాలీ (ఇల్లెందు), ఆంజనేయులు, ఆర్ సత్యనారాయణ(కొత్తగూడెం), శివనాగిరెడ్డి(కారేపల్లి), బాలకృష్ణ(భద్రాచలం). తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిపార్టుమెంటు ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో ఈపోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు.

ఫిట్టా.. అన్‌ఫిట్టా?

- సందిగ్ధంలో సింగరేణి కార్మికులు
- వేతనం లేక అల్లాడుతున్న చీకటి సూర్యులు
- మెడికల్ బోర్డు ఏర్పాటులో నిర్లక్ష్యం
- పదినెలలైనా తేల్చని యాజమాన్యం

మణుగూరురూరల్, జనవరి 6: పది నెలలకు ముందు వారం త సింగరేణి కార్మికులు. ఆరోగ్యంగా ఉన్న రోజుల్లో వేలల్లో వేతనాలు తీసుకునే వారు. ప్రస్తుతం పదినెలలుగా పిట్టా.. అన్ ఫిట్టా అనేది తేలక సందిగ్ధంలో ఉన్నారు. దీనికి తోడు వేతనం లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. పది నెలలుగా సింగరేణి యాజమాన్యం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయంలో చూపి న నిర్లక్ష్యం వారి జీవితాలనే ఒక్కసారిగా తల కిందులు చేసింది. ఇది సింగరేణి సంస్థలో పనిచేస్తూ పది నెలల క్రితం ఆరోగ్యం బాగోలేక మెడికల్ బోర్డుకు రిఫర్ చేసిన కార్మికుల దీన స్థితి. ఇలాంటి వారు మొత్తం సింగరేణి వ్యాప్తంగా సుమారు 700 మందికి పైగా కార్మికులు వేతనాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు.

సింగరేణి వ్యాప్తంగా...

ఆరోగ్యం బాగలేక సింగరేణి వ్యాప్తంగా యాజమాన్యం అన్‌ఫిట్ చేసి మెడికల్ బోర్డుకు రిఫర్ చేసిన వారు సుమారు 700 మంది కార్మికులకు పైగానే ఉంటారు. వీరందరికి యాజమా న్యం అన్‌ఫిట్ చేసిన ఆరునెలల వరకే సగం ఇస్తోంది. ఆ తరువాత వారు మెడికల్ బోర్డును నుంచి ఫిట్ అని ధ్రువపత్రం తెచ్చుకునే వరకు ఎలాంటి జీతాన్నివ్వదు. పదినెలలుగా మెడికల్ బోర్డును ఏర్పాటుచేయకపోవడంతో అన్‌ఫిట్ అయిన కార్మికులు జీతం లేక ఇంటి పోషణకు ఇక్కట్లపాలవుతున్నారు. అత్యవసరానికి చేతిలో రూపాయిలేక అప్పులు తెచ్చే దీనస్థితికి చేరుకున్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటుచేయాలని కోరుతున్నారు.

మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలి

● ప్రభాకర్‌రావు, ఎస్‌సీఎంఎల్‌యూ, మణుగూరు



సింగరేణి యాజమాన్యం మెడికల్ బోర్డును పది నెలలుగా ఏర్పాటు చేయకపోవడం దారుణం. దీంతో సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్‌ఫిట్ కార్మికుల విషయంలో యాజమాన్యం నిర్ల క్ష్యం ప్రదర్శిస్తోంది. ఇప్పటికైనా మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలి. లేని పక్షంలో కార్మికుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుంది.

- ఏడాదికి పైగా వేతనం లేదు:

● కె రాంమూర్తి, కేపీయూజీ గని లైన్‌మేన్, మణుగూరు



నడుం నొప్పితో బాధపడుతున్న నన్ను ఏరియా యాజమాన్యం అన్‌ఫిట్ చేసి మెడికల్ బోర్డుకు పంపింది. డిసెంబర్ 2016న నుంచి నాసమస్య మెడికల్ బోర్డులో పెండింగ్‌లో ఉంది. ఏడాదిగా జీతంలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి నాలాంటి వారి సమస్యను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలి. మాలాంటి కుటుంబాలను ఆదుకోవాలి.

ఈ విషయమై కొత్తగూడెం జీఎం పర్సనల్(ఐఆర్‌పీఎం) ఆనందరావును ఫోన్‌లో వివరణ కోరేందుకు 'ఆంధ్రజ్యోతి' ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

పదినెలలుగా మెడికల్ బోర్డు ఏర్పాటులో నిర్లక్ష్యం..

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికులు అనారోగ్యానికి గురై విధులు నిర్వహించేందుకు ఇబ్బందులు పడుతున్న వారిని ఆయా ఏరియాల అధికారులు కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటుచేసే మెడికల్ బోర్డుకు రిఫర్ చేస్తారు. అలా రిఫర్‌చేసిన కార్మికుల ఆరోగ్యపరిస్థితిని మెడికల్ పరీక్షించి ఉద్యోగం చేయగలడా? అండర్‌గ్రౌండ్ గనుల్లో చేయగలడా లేదా? అని పరీక్షిస్తారు. కార్మికుడి ఆరోగ్య పరిస్థితిని బట్టి ఉపరితల పనులకు బదిలీ చేయడం లేదా.. అన్‌ఫిట్ చేసి వారసులకు ఉద్యోగ అవ కాశం కల్పిస్తారు. ఇందుకోసం ప్రతి రెండు, లేదా మూడు నెలలకు ఒకసారి మెడికల్ బోర్డును ఏర్పాటు చేస్తారు. గత ఏడాది ఫిబ్రవరి నెలలో మెడికల్ బోర్డును ఏర్పాటు చేసిన సింగరేణి యాజమాన్యం నాటినుంచి నేటి వరకు మరలా ఏర్పాటు చేయలేదు. దీంతో మెడికల్ బోర్డు రిఫర్‌చేసిన కార్మికులకు వేతనాలు లేక వేలల్లో జీతాలు తీసుకున్న కార్మికులు ప్రస్థుతం వంద.. యాభై రూపాయాలను అడక్కునే స్థితికి వచ్చారు.

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో

జిల్లా విద్యార్థినుల ప్రతిభ

సౌత్ ఇండియా సైన్స్‌ఫేర్‌కు ఎంపిక

రేపటి నుంచి హైదరాబాద్‌లో ఎగ్జిబిషన్

కొత్తగూడెం అర్బన్, జనవరి 6: ఇటీవల వరంగల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మూడు ప్రథమ బహుమతులు లభించా యని జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి, జిల్లా సైన్స్ అధికారి ఎస్. చలపతిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ విభాగంలో కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి త్రివేణి పాఠశాల విద్యార్థినీ 'భూకంపాలు - సమాచారం - రక్షణ జాగ్రత్తలు' అనే ఎగ్జిబిట్‌కు ప్రథమ బహుమతి లభించింది. సీనియర్ విభాగంలో భద్రాచలం సెయింట్ పాల్స్ పాఠశాలకు చెందిన 'బయోనిక్ ఐ థర్డ్ ఐ ఫర్ ది బ్లయిం డ్ అండ్ ప్రోస్థిటిక్ హ్యాండ్' అనే ప్రాజెక్ట్ ఎంపికైంది. ఉపాధ్యాయ విభాగంలో కొత్తగూ డెంలోని కూలీలైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు జి. అనురాధ ప్రదర్శించిన 'నోకాస్ట్ - లోకాస్ట్' అనే టీచింగ్ లెర్నింగ్ మెటీ రియల్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. ఈ నెల 8తేదీ నుంచి హైదరాబా ద్‌లో జరిగే దక్షిణ భారత స్థాయి సైన్స్ ఫెయి ర్‌కు ఈ ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి తొలిసారిగా దక్షిణ భారతదేశ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తంచేశారు.



అవార్డు అందుకుంటున్న విద్యార్థినులు

జేకే-5 ఓసీలో సౌకర్యాలు కల్పించాలని ఆందోళన

ఇల్లెందుటౌన్, జనవరి 6: సింగరేణి ఇల్లెందు ఏరియా జేకే-5 ఓసీలో కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఓసీ మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్ నాయకులు మాట్లాడుతూ క్యాంటీన్‌లో మెనూ మార్పుచేసి శుభ్రమైన, రుచికరమైన పలహారాలను అందించాలన్నారు. ఆర్‌వో వాటర్‌ప్లాంట్ తక్షణమే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. క్యాంటీన్‌లో మూడుషిఫ్టుల కార్మికులకు టీ. సౌకర్యంతోపాటు ప్లేడేరోజు కూడా సౌకర్యం క ల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు ఎస్.రంగనాధ్, లింగాల జగన్నాధం, బోలకుమార్‌సింగ్, పీవీ. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కేటీపీఎస్ ఏడోదశ కూలింగ్ టవర్ పూర్తి

ఏడాదిన్నరలోనే నిర్మాణం పూర్తిచేసిన అధికారులు

175 మీటర్ల టవర్‌తో రికార్డు

ఘనతను సాధించిన ఇంజనీర్ల బృందం

కేటీపీఎస్(పాల్వంచ), జనవరి 6: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ (కేటీపీఎస్)కు అనుబంధంగా రూ 5,290 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉన్న కేటీపీఎస్ ఏడోదశ కూలింగ్ టవర్ నిర్మాణం పూర్తయింది. బారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ వద్ద సబ్ కాంట్రాక్టు తీసుకున్న పహార్‌పూర్ కంపెనీ నిర్మాణం ప్రారంభించిన ఏడాదిన్నరలో పనులు పూర్తిచేయటం విశేషం, 2015 జనవరి ఒకటిన ఏడోదశ నిర్మాణ పనులు ప్రారంభంకాగా 2016జులై వరకూ ఏమాత్రం కూలింగ్ టవర్ నిర్మాణ పనులు మొదలుపెట్టని సంస్థ మొదటి నుంచి దూకుడుగా పనులు చేయటంతో 2017 డిశంబర్ 30నాటికి పనులు పూర్తిచేసి రికార్డు సృష్టించింది. 175 మీటర్ల ఎత్తులో నిర్మాణం పూర్తిచేసుకున్న కూలింగ్ టవర్ నిర్మాణానికి రేయింబవళ్లూ 400 మంది చొప్పున కార్మికులు పనిచేశారు. వాస్తవానికి డిసెంబర్ 31కి పూర్తిచేయ్యాలనే నిబంధన ఉన్నా రికార్డుకోసం అధికారులు ఒక్క రోజు ముందే పూర్తి చేసారు. సుమారు రూ.90 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టిన కూలింగ్ టవర్ బీహెచ్‌ఈఎల్, పహార్‌పూర్ కంపెనీలు సంయుక్తంగా శ్రమించటంతో దేశంలోనే అత్యంత వేగంగా నిర్మాణం పూర్తిచేసుకున్న యూనిట్‌గా గుర్తింపు పొందింది.

40మంది ఇంజనీర్లు, జెన్‌కో సీఎండీ, ప్రాజెక్టు డైరెక్టర్ రాధాకృష్ణ, ఓఅండ్ఎం చీఫ్ ఇంజనీర్ సమ్మయ్య, ఎస్ఈ యుగపతిలు ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవటంతో కూలిం గ్ టవర్ నిర్మాణం జరిగింది. ఈమేరకు కార్మికులు రికార్డుపట్ల కూలింగ్ టవర్ ప్రదేశంలో బాణసంచా కాల్చి సందడి చేశారు.



రికార్డుస్థాయిలో నిర్మాణం పూర్తిచేసుకున్న టవర్ ఇదే

4 నుంచి 'కట్టమైసమ్మ' జాతర



అశ్వారావుపేట రూరల్, జనవరి6: మండలంలోని నారాయణ పురంలో వేంచేసి కట్టమైసమ్మ తల్లి ఆలయంలో ఫిబ్రవరి నాలుగు నుంచి ఎనిమిదో తేదీ వరకు జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. శనివారం వారు ఆలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. ఐదు రోజులు జరిగే జాతరకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయన్నారు. ప్రత్యేక పూజలతో పాటు జాతరలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

పండగ 'తీపి' కష్టమేనా?

- బెల్లం విక్రయాలపై ఎక్సైజ్‌శాఖ ఆంక్షలు
- అమ్మేందుకు జంకుతున్న వ్యాపారులు
- నిబంధనలు సడలించాలంటున్న మహిళలు

అన్నపురెడ్డిపల్లి, జనవరి6: మన్యం ప్రాంతాల్లో ఎక్సైజ్ శాఖాధికారులు విధించిన నిబంధనలతో బెల్లం విక్రయించెందుకు వ్యాపారులు వెనుకడుగు వేస్తున్నారు. దీంతో సంక్రాంతి పండుగకు సంప్రదాయ పిండి వంటల చేయడం కష్టమేనని పలువురు మహిళలు ఆందోళన చెందుతున్నారు. కిరాణా షాపులల్లో బెల్లం విక్రయాలపై ఎక్సైజ్ శాఖ నజర్ వేసింది. ఎటువంటి బెల్లమైనా... నల్లదేఅంటూ.. సారాకు వినియోగించేదంటూ... అధికారులు వేధిస్తుండటంతో వ్యాపారాలు జంకుతున్నారు.

కాపుసారా నిషేధంలో భాగంగా..

కాపుసారా నిషేధంలో భాగంగా ఎక్సైజ్ శాఖాధికారులు బెల్లం విక్రయాలపై, తరలింపుపై ఆంక్షలు విదించారు. బైండోవర్ అయిన వ్యాపారులు నిబంధనల మేరకు బెల్లం విక్రయించాలని ఆంక్షలు విధించినట్లు సమాచారం. బైండోవర్ అయిన వ్యాపారి 5, 10 కిలోల కంటే అధికంగా విక్రయించారదని, కొనుగోలు చేసిన వ్యక్తుల ఆధార్‌కార్డు నకలు, ఫోన్ నెంబరు కొనుగోలు చేసిన పరిమాణాన్ని రోజువారిగా రికార్డులు నిర్వహించాలని నిబంధనలు కూడా విధించారు. దీంతో వ్యాపారులు బెల్లం విక్రయించేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారు. అధిక మొత్తంలో నిల్వలు ఉంటే సదరు వ్యాపారిపై కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తుండటంతో వ్యాపారులు విక్రయాలకు వెనకడుగువేస్తున్నారు.

ఆంధ్రా నుంచి దిగుమతి

పరిసర ప్రాంతాలనుంచి విక్రయించెందుకు తీసుకువచ్చె బెల్లంలో నాణ్యత లేదని వ్యాపారులు.. ఆంధ్రా ప్రాంతాలు తాడేపల్లి గూడెం, పలు పట్టణాల నుంచి నాణ్యమైన బెల్లాన్ని దిగుమతి చేసుంకుంటారు. ఈ క్రమంలో ఎక్సైజ్‌శాఖ బెల్లం వాహనాన్ని పట్టుకుంటే తమపరిస్థితి ఆగమ్యగోచరమని.. వ్యాపారులు భయాందోళన చెందుతున్నారు.



దుకాణంలో నిల్వ ఉన్న బెల్లం

నిబంధనలు సడలించాలి..

కాపుసారా సంగతేంటోనని.. సంక్రాతి పర్వదినానికి 'తీపి' దొరకడం ప్రశ్నార్థంగా మారిందని పలువురు గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా.. అధికారులు బెల్లం విక్రయాలపై ఉన్న నిబంధనలను సడలించాలని మహిళలు, పలు గ్రామాల వాసులు కోరుతున్నారు.

'ఈ పాస్'తో ప్రజలకు ఇబ్బందులు

- చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

దమ్మపేట, జనవరి6: ఈపాస్ యంత్రాలు సక్రమంగా పనిచేయడం లేదని దీంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతుతో ఫోన్‌లో తెలిపారు. ఆయన మొద్దులగూడెంలో ఓ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయను పలువురు లబ్ధిదారులు కలిశారు. యంత్రం పనిచేయకపోవడంతో గంటల తరబడి వేచిఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని విన్నవించారు. సిగ్నల్ అందడం లేదని.. మరలా రేషన్ దుకాణానికి రావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే తాటి సమస్యకు కారణమేంటని డీలరును అడిగి తెలుసుకున్నారు. సిగ్నల్స్ లేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆయన తెలపడంతో కలక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు.



యంత్రాన్ని పరిశీలిస్తున్న తాటి

బయోమెట్రిక్ ప్రారంభం

చంద్రుగొండ, జనవరి6: చంద్రుగొండలోని రేషన్ షాపులల్లో బయోమెట్రిక్ విధానాన్ని శనివారం తహసీల్దార్ కనకదుర్గ ప్రారంభించారు. అక్రమాలను అరికట్టెందుకు బయోమెట్రిక్‌ను ప్రవేశపెట్టినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజశేఖర్, వీఆర్వో రజాక్, డీలర్లు పాల్గొన్నారు.

'పెసా' చట్టాన్ని పక్కాగా అమలుచేయాలి

- తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

అశ్వారావుపేట రూరల్, జనవరి6: ఎజెన్సీ ప్రాంతాల్లో పెసా చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు మడకం ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వినాయకపురంలో శనివారం ఆసంఘం మండల అధ్యక్షుడు పాయం దుర్గారావు అధ్యక్షతన సమావేశ జరిగింది. సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో భూ బదలాయింపు 1/70చట్టానికి పూర్తి విరుద్ధంగా జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు అక్రమ పద్దతిలో గిరిజనేతరులకు భూబదలాయింపులు చేస్తున్నారని, ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న దేవాలయాల పాలకమండళ్లను పూర్తిగా గిరిజనులతోనే ఏర్పాటు చేయాలని కోరారు. మాజీ సర్పంచ్ చిచ్చోడి సీతారాములు, తదతరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రసాద్

క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఎస్ఐ

చంద్రుగొండ, జనవరి6: చంద్రుగొండలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు మండలాల స్థాయి క్రికెట్ పోటీలను శనివారం ఎస్ఐ ప్రసాద్ ప్రారంభించారు. చంద్రుగొండ, సుజాతనగర్, కొత్తగూడెం, జులురుపాడు, అన్నపురెడ్డిపల్లి మండలాల క్రిడాకారులు ఈపోటీల్లో పాల్గొన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ రుక్మిణి, జడ్పీటీసీ సభ్యుడు కృష్ణారెడ్డి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు కె. వెంకటరెడ్డి, దడిగల మల్లేష్, కెసబోయిన నర్సింహరావు, నిర్వాహకులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న ఎస్ఐ

సెల్‌ఫోన్ పేలి ఒకరికి గాయాలు

ములకలపల్లి, జనవరి6: ఇంట్లో నిద్రిస్తూ సెల్‌ఫోన్ పాటలు వింటుండగా పేలటంతో ఒకరు గాయపడ్డారు. ఈ సంఘటన శనివారం వెలుగు చూసింది. మండల పరిధిలోని పూసుగూడెం పంచాయతీ సంజీవపల్లికి చెందిన ఊకే రవి ఈనెల 4న పాల్వంచలోని ఓ సెల్‌ఫోన్‌ను రూ.3,499కు కొనుగోలు చేశాడు. అదేరోజు మొబైల్ చార్జింగ్‌పెట్టి రాత్రి ఇంట్లో పాటలు వింటుండగా అది పేలింది. రవి మెడభాగం వద్ద గాయమైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

చంద్రుగొండ, జనవరి6: ఎమ్మెల్యే దత్తత గ్రామమైన తిప్పనపల్లికి రూ.కోటి నిధులు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు చిత్ర పటాలకు శనివారం ఆ గ్రామస్థులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పార్వతి, టీఆర్ఎస్ నాయకులు రామారావు, జాఖీర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

ఆత్మ కమిటీ సమావేశం



మాట్లాడుతున్న అఫ్జల్‌బేగం

ములకలపల్లి, జనవరి6: అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీస్ (ఆత్మ) అశ్వారావుపేట నియోజకవర్గ కమిటీ సమావేశం శనివారం ములకలపల్లిలో జరిగింది. ఏడీఏ అఫ్జల్ బేగం హాజరై 2017-18 సంవత్సరానికి నియోజకవర్గానికి రూ.2.40లక్షలు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. దీంతో నియోజకవర్గంలోని రైతులకు వ్యవసాయ సదస్సులు, విజ్ఞాన యాత్రలు నిర్వహించుటకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. సదస్సుల్లో శాస్త్రవేత్తలు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో ఆత్మ కమిటీ ఉపాధ్యక్షులు తాండ్ర లక్ష్మణ్‌రావు, పుష్పాల చందర్‌రావు, శనగపాటి రవి, అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి ఏవోలతోపాటు స్థానిక ఏటీఎ. కరుణామయి సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

అశ్వారావుపేట రూరల్, జనవరి6: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని కుడుములపాడు ప్రాంతం నుంచి దమ్మపేట మండలంలోని మల్కారం వైపుకు ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్నారు. సమాచారం మేరకు ఏఎస్ఐ శంకరరావు తన సిబ్బందితో ట్రాక్టర్‌ను పట్టుకోని ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

పన్నులు చెల్లించి అభివృద్ధికి పాటుపడండి

- డీపీవో ఆశాలత

అన్నపురెడ్డిపల్లి, జనవరి6: బకాయిలుగా ఉన్న ఇంటి పన్నులను చెల్లించి.. ప్రజలు పంచాయతీల అబివృద్ధికి సహకరించాలని జిల్లా పంచాయతీ అభివృద్ధి అధికారి ఆశాలత కోరారు. శనివారం యర్రగుంట పంచాయతీలో ఇంటి పన్నుల వసూళ్లను పర్యవేక్షించారు. ఆమె మాట్లాడుతూ 100శాతం మరుగుదొడ్లు నిర్మించుకున్న పంచాయతీలకు ప్రభుత్వం ప్రోత్సాహక నిధులు అందజేస్తుందన్నారు. ఆమె వెంట ఈవోఆర్‌డీ లక్ష్మిరమాకాంత్, సెక్రటరి గురునాధరావు, పసుపులేటి కృష్ణ ఉన్నారు.



రసీదును అందిస్తున్న డీపీవో

గ్రామస్థులంతా ఐక్యంగా ఉండాలి: సీఐ అబ్బయ్య

అశ్వారావుపేట రూరల్, జనవరి6: కులమతాలకు అతీ తంగా గ్రామస్థులంతా ఐక్యంగా జీవించాలని సీఐ అబ్బయ్య సూచించారు. మండలంలోని అనంతారం గ్రామస్థులతో శనివారం సీఐ అబ్బయ్య, ఎంపీపీ బరగడ కృష్ణతో కలిసి సమావేశమయ్యారు. సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు నిర్వహించరాదని సూచించారు. పేకాట అందరూ దూరంగా ఉండలన్నారు. యువత సమయాన్ని వృథా చేయకుండా ఉపాధి మార్గాలను చూసుకోవాలని పలు సూచనలు చేశారు.

దివ్యాంగులకు బస్‌పాసుల అందజేత

అశ్వారావుపేట టౌన్, జనవరి 06: అశ్వారావుపేటలో శనివారం దివ్యాంగులకు రాయితీ బస్‌పాసులు అందించారు. సత్తుపల్లి ఆర్టీసీ ఆధ్వర్యంలో ఐకేపీ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 32మందికి 50శాతం రాయితీపై అందించారు. కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ డీఎం గౌతవి, ఏడీసీ షెర్మా పాష, కండక్టర్ నాగల్‌మీరా, ఐకేపీ సీసీ సత్తిబాబు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి: సర్పంచులు

అశ్వారావుపేట రూరల్, జనవరి6: గ్రామాల అభివృద్ధిలో అందరూ కీలకంగా వ్యవహరించాలని, అధికారులు ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు కృషిచేయాలని సర్పంచులు కంగాల భూలక్ష్మీ, భూక్యా అమ్మ సూచించారు. మండలంలోని కావడిగుండ్ల, కన్నాయిగూడెం గ్రామపంచాతీల గ్రామసభలను శనివారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించారు. సర్పంచులు కంగాల భూలక్ష్మీ, అమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో పలు అంశాలపై చర్చించారు. పంచాయతీల్లో చేపట్టాల్సిన అభివృద్ధిపై చర్చించి తీర్మానాలు చేశారు. సమావేశంలో కార్యదర్శి గోపి మహదేవ, ఏపీవో శ్రీనివాస్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలతో పాటు పలువురు పాల్గొన్నారు.






పనులను పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంతు, అధికారులతో చర్చిస్తున్న స్మితాసబర్వాల్, రథంగుట్ట వద్ద నిర్మించిన పైప్‌లైన్

‘మిషన్‌భగీరథ’ దేశానికే ఆదర్శం

- సీఎం కేసీఆర్ నమ్మకాన్ని నిలబెడదాం
- ఉగాది కల్లా అన్ని గ్రామాలకూ తాగునీరు సరఫరా
- ఆర్అండ్‌బీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- స్మితాసబర్వాల్, ప్రశాంత్‌రెడ్డితో కలిసి పనుల పరిశీలన

(ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం), అశ్వాపురం జనవరి6: మిషన్ భగీరథ పథకం దేశానికే ఆదర్శమని ఆర్అండ్‌బీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం అశ్వాపురం మండలం పాముపల్లి సమీపంలోని రథంగుట్ట వద్ద మిషన్ భగీరథ పనులను సీఎంవో ప్రత్యేక కార్యదర్శి స్మితా సబర్వాల్, మిషన్‌భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డితో కలిసి పరిశీలించారు.

పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
ఆర్అండ్‌బీ మంత్రి తుమ్మల

ఈసందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో కలిసి పనులను పర్యవేక్షించారు. పనుల్లో పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తుమ్మల మాట్లాడుతూ ఉగాది నాటికి ఇంటింటికీ తాగునీరు అందజేయాలన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పూసూరు, దుమ్ముగూడెం, పాలేరు, వైరా లో ఇన్‌టేక్‌వెల్‌లను నిర్మిస్తున్నట్టు వివరించారు. నాలుగు ఇన్‌టేక్‌వెల్‌ల పనులు పూర్తి కావొచ్చాయన్నారు. వీటిల్లో వైరా,పాలేరులో ప్రయోగాత్మక పరుగు దశలో ఉన్నాయన్నారు. ఫిబ్రవరి నాటికి అన్ని సెగ్మెంట్లలో ట్రయల్ రన్ నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగానే పనులను పరిశీలిస్తున్నామన్నారు. మిట్టగూడెం రథంగుట్ట, కనకగిరిగుట్టల వద్ద కొన్ని అవాంతరాల మూలంగా పనులు జాప్యం జరుగుతోందని.. అక్కడ కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కల్వర్టుల వద్ద నిర్లక్ష్యంగా పనులు చేయడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
మిషన్‌భగీరథ వైస్‌చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి



మిషన్‌భగీరథ పనుల్లో అలసత్వం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని మిషన్‌భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి అన్నారు. పథకం తీరుతెన్నులపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. మిషన్ భగీరథ ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రికని, ఆడబిడ్డ నెత్తిమీద బిందె పెట్టుకొని తాగునీళ్ల కోసం రోడ్డెక్కొద్దన్న లక్ష్యంతో రూ. 42వేల కోట్లతో మిషన్‌భగీరథ పథకానికి రూపకల్పన చేశామన్నారు. పది నాటికి జిల్లాలోని పూసూరు సెగ్మెంట్‌లో 147 గ్రామాలకు, పాలేరు సెగ్మెంట్‌లో 370 గ్రామాలకు 20వ తేదీ నాటికి బల్క్‌వాటర్ సరఫరా చేస్తామన్నారు. 25న ట్రయల్ రన్ నిర్వహించి వైరాలో 460 గ్రామాలకు, నెలాఖరు నాటికి ట్రయల్ రన్ నిర్వహించి దుమ్ముగూడెంలో 1,480 గ్రామాలకు నీరు సరఫరా చేస్తామన్నారు. పనుల తీరును ఎప్పటికప్పుడు తనకు, మంత్రి తుమ్మలకు, స్మితాసబర్వాల్‌కు ఫొటోలు, వీడియో తీసి పంపాలన్నారు. పనులు సకాలంలో పూర్తి చేస్తేనే కాంట్రాక్ట్ సంస్థలకు పేరొస్తుందన్నారు. మిషన్ భగీరథ బృహత్తర పథకమని ఇది కాంట్రాక్టర్లు, అధికారులు గుర్తుఎరగాలన్నారు, సమీక్షసమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సీఎంవో ప్రత్యేక కార్యదర్శి స్మితాసబర్వాల్, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీహన్మంతు, భద్రాచలం సబ్‌కలెక్టర్ పమెలా సత్పతి, ఖమ్మం జేసి వినయ్‌కృష్ణారెడ్డి, ప్రాజెక్ట్ ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డి, సీఈ విజయ్‌పాల్ రెడ్డి, ఎస్ఈ శ్రీనివాసు, ఈఈ రవీందర్, కన్సల్టెన్సీ ఈఈ సురేష్‌కుమార్, డీఈ యేసుబాబు, బూర్గంపాడు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజయనిర్మల అశ్వాపురం జడ్పీటీసీ లత పాల్గొన్నారు.

హామీల అమల్లో ప్రభుత్వం విఫలం

- సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య



విలేకరులతో మాట్లాడుతున్న కనకయ్య

(ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం): హామీల అమల్లో రాష్ట్ర సర్కారు విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య విమర్శించారు. శనవారం కొత్తగూడెంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోనే అత్యధిక ఎస్టీ జనాభా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం అభివృద్ధిలో వెనుకబడి ఉందన్నారు. జిల్లాలో పారిశ్రామిక, వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేస్తే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. కానీ ఈ దిశగా పాలకులు దృష్టి సారించకపోవడం దారుణమన్నారు. ఇటీవల భద్రాచలంలో నిర్వహించిన సీపీఎం జిల్లా ప్రథమ మహాసభలు విజయవంతమయ్యాయన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, యెలమంచి రవికుమార్, గుగులోతు ధర్మా, కొక్కెరపాటి పుల్లయ్య, అన్నవరపు సత్యనారాయణ, పలువురు సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

కమీషన్ల కోసమే పథకాలు: తుళ్లూరి



మణుగూరురూరల్, జనవరి6: కమీషన్ల కోసమే ప్రభుత్వం పథకాలు ప్రవేశపెడుతోందని టీడీపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు. శనివారం మణుగూరు వచ్చిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మిషన్ కాకాతీయ, మిషన్ భగీరథకు రూ.వేల కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సమయంలోనే తెలంగాణలో దాదాపు 70 శాతం మేర గ్రామాల్లో రక్షిత నీరు అందిందన్నారు. మిగతా గ్రామాలకు అందుబాటలో ఉన్న ప్రాంతాల్లో నీటిని సరఫరా చేయకుండా మిషన్ భగీరథకు రూపకల్పన చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికి మిషన్ భగిరథ పనులు సగం కూడా పూర్తి కాలేదని, ఇంకెప్పుడు నీళ్లు ఇస్తారని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు కేవీ రావు, కూచిపూడి బాబు, వట్టం నారాయణ దోర, పుచ్చకాయల శంకర్, కోమరం పాపారావు, వల్లభనేని రమణ, అచంట సాయి, కమరున్నిసాబేగం, కురం నర్సింహారావు పాల్గొన్నారు.

సదరం.. కష్టాలమయం

- శాఖల మధ్య కొరవడిన సమన్వయం
- పేర్లు నమోదు చేసుకునే చోట తోపులాట
- అవస్థలు పడిన దివ్యాంగులు
- ఉత్సవ విగ్రహాలుగా వలంటీర్లు

కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 6:

- 2015లో నాకు సదరం ధ్రువపత్రం జారీచేసినట్టు రికార్డుల్లో ఉంది. కానీ నేటికీ ఇవ్వలేదు. పెనుబల్లి గ్రామానికి చెందిన ఓ వృద్ధుడి ఆవేదన.
- 2011లో సదరం ధ్రువపత్రం జారీ అయింది. నేను ఆన్‌లైన్‌లో ధ్రువపత్రం తీసుకున్నాను. దానిపై సంతకంలేదు... చెల్లుతుందా? లేదా? ఓ వ్యక్తి సందేహం.
- గతంలో జరిగిన శిబిరంలో ఫొటోలు దిగినా ఇప్పటిదాకా ధృవపత్రం రాలేదు. ఇప్పుడు వివరాలు నమోదు చేయాలా వద్దా.. వందలాది మంది బాధితుల ఆవేదన.

జిల్లాలోని పెద్దాసుపత్రిలో శనివారం నిర్వహించిన సదరం శిబిరంలో దివ్యాంగులు పడ్డ ఇబ్బందులు అన్నీఇన్నీకావు. అసలే అసహాయులు... ఇటు కిక్కిరిసిన గదులు... సమాధానం చెప్పేవారే కరువు.. వెరసి వైకల్య నిర్ధారణ శిబిరం (సదరం) కాస్తా కష్టాలమయంగా మారింది. అవగాహనలేమి, స్పష్టత ఇవ్వని సంబంధిత శాఖల కారణంగా దివ్యాంగులు ఇబ్బందులుపడ్డారు. శిబిరానికి జిల్లాలోని అన్ని మండలాల నుంచి సుమారు రెండువేల మంది దివ్యాంగులు హాజరయ్యారు. అధికారులు ఆరు విభాగాల్లో పరీక్షలు నిర్వహించి వైకల్య నిర్ధారణ చేపట్టారు. డాక్టర్ దుర్గయ్య పర్యవేక్షణలో ఈ శిబిరం కొనసాగింది.

శిబిరంలో అంతా గందరగోళం...

సదరం శిబిరం నిర్వహిస్తున్నట్లు తేదీ ప్రకటించారు తప్ప ఎక్కడి వారు రావాలో.. ఏ మండలస్థాయిలో చేపడుతున్నారో అవగాహన కల్పించలేదు. దీంతో అంతా గందరగోళం ఏర్పడింది. అవసరం లేనివారు, గతంలో ధ్రువపత్రాలు పొందినవారు అనేక మంది శిబిరం వద్దకు ఉదయం నుంచే బారులు తీరారు. దీంతో సదరం శిబిరంలో కాస్త గందరగోళం నెలకొంది. దివ్యాంగులు, బుద్ధిమాంధ్యులు, అంధులు రావడంతో వారి అవస్థలు వర్ణనాతీతం. తొలుత పేర్లు నమోదు చేసుకునే ప్రదేశంలో కిక్కిరిసిపోయారు.



పేర్లు నమోదు చేసుకునేందుకు కిక్కిరిసిన దివ్యాంగులు

దీంతో తోపులాట చోటుచేసుకుంది. అయినప్పటికీ అధికారులెవ్వరూ ఆ వైపు రాలేదు. పైగా దివ్యాంగులకు సలహా ఇచ్చి సహకరించేవారే కరువయ్యారు. పేరు నమోదు చేసుకున్న తర్వాత సంబంధిత విభాగానికి వెళ్లేందుకు దివ్యాంగులు నానా తంటాలు పడ్డారు. ముఖద్వారం వద్ద ఇద్దరు వలంటీర్లను అధికారులు నియమించారు. వారు కేవలం గది నెంబర్ చెప్పడం వరకే పరిమితమయ్యారు. ఆ గది ఎక్కడుందో తెలుసుకునేందుకు దివ్యాంగులు పడ్డ బాధలు అన్నీఇన్నీకావు. దీనికితోడు అన్ని విభాగాలు పరీక్షలు ఆసుపత్రి గదుల్లో నిర్వహించడంవల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇక కాళ్లు లేని వారు త్రి చక్రవాహనంలో వెళ్లి రావటానికి ఇబ్బందులు పడ్డారు.

ఇలా చేస్తే మేలు...

ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో నిర్వహించే సదరం శిబిరాల సమయాల్లో మండలాల వారీగా బాధితులకు వికలత్వ నిర్ధారణ పరీక్షలు జరపాలి. మండల, గ్రామ స్థాయిలో ధ్రువపత్రాలు లేని వారిని గుర్తిస్తే సదరం కష్టాలు తప్పుతాయి. క్షేత్రస్థాయిలో మండలాలు వేదికగా ఆయా శాఖలు సమన్వయంతో ధ్రువపత్రాలు అవసరమైన అర్హుల జాబితాను రూపొందించి ఆసుపత్రిలో తేదీల వారీగా నిర్వహించే వైద్య పరీక్షల శిబిరానికి సిఫారసు చేస్తే ఉపయుక్తంగా ఉంటుంది.

కలెక్టర్‌గారూ ఇదేనా సమన్వయం

పలు కార్యక్రమాల నిర్వహణలనో జిల్లాలో శాఖల మధ్య సమన్వయం లోపం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. ఎవరికి వారే తప్పించుకునే ధోరణి ప్రదర్శించారు. శనివారం నాటి సదరం శిబిరం ఇందుకు ఉదాహరణ. ఇందిరా క్రాంతిపథం, డీఆర్‌డీఏ, వైద్య ఆరోగ్యశాఖల సమన్వయ లోపంవల్లే ఈ పరిస్థితి ఎదురైందని దివ్యాంగులు ‘ఆంధ్రజ్యోతి’తో వాపోయారు.





మోటార్ సైకిల్ సూపర్‌మెన్!

సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలసిపోతాయి.

బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటో క్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒక దాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.


ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మెన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకోని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.

అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్లు విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.





పజిల్ పూరించండి




నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి



జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

పదాలు కనుక్కోండి

sun
boat
heart
snail
puppy
carrot

l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి



జవాబులు

జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యులు
పొడుపు కథ : పిల్లనగ్రోవి
పజిల్ పూరించండి : 0
(టాప్ నుంచి 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)
జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

తేట తెలుగు

దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం



పదిలోగా జీవో అమలుచేయాలి

- దేవాదాయశాఖ అధికారులకు అల్టిమేటం
- 11న హైదరాబాద్‌లో కార్యాచరణ ప్రకటన
- ఆందోళన చేపడతామని హెచ్చరిక
- అర్చక, ఉద్యోగుల సంఘం (జేఏసీ) రాష్ట్ర అధ్యక్షుడు గంగు భానుమూర్తి



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు భానుమూర్తి

ఖమ్మం సాంస్కృతికం, జనవరి 6: రాష్ట్రంలోని ఆలయాల్లో పనిచేస్తున్న అర్చక, ఉద్యోగులకు ఈ నెల 10వ తేదీలోగా ట్రెజరీ వేతనాల చెల్లింపులకోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన జీవోను అమలు చేయాలని రాష్ట్ర దేవాలయాల అర్చక, ఉద్యోగుల సంఘం (జేఏసీ) అధ్యక్షుడు గంగు భానుమూర్తి దేవాదాయశాఖ అధికారులను డిమాండ్ చేశారు. 10వ తేదీలోగా అమలు చేయకపోతే 11న హైదరాబాద్‌లో ఆందోళన కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు. శనివారం ఖమ్మంలో జరిగిన అత్యవసర రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి గతేడాది సెప్టెంబరు 15న జీవో 577ద్వారా రాష్ట్రంలోని 654 దేవాలయాల్లో పనిచేస్తున్న 5,625మంది అర్చక సిబ్బందికి 2015 పీఆర్‌సీని అమలు చేస్తూ వేతనాలు ఇవ్వాలని ఆదేశించారన్నారు. దేవాదాయ శాఖలో పనిచేస్తున్న అందరిని రెగ్యులరైజేషన్ స్కేల్ ఫిక్సేషన్ చేస్తూ వేతనాలు ఇవ్వాలని ఆదేశించారన్నారు. 2017నవంబరు వేతనం డిసెంబరు ఒకటిన చెల్లిస్తామని జీవోలో తెలిపారని పేర్కొన్నారు. కానీ డిసెంబరు ఒకటిన 5,625 మందికి బదులు కేవలం 784మందికి మాత్రమే పెంచిన పాక్షిక వేతనం వారి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారన్నారు. పాత వేతనం పూర్వ పద్ధతిలో దేవస్థానం నుంచి తీసుకోవాలని అధికారులు మౌఖికంగా తెలిపారన్నారు. ఒక వ్యక్తికి రెండు పద్దుల ద్వారా వేతన విధానం అమలును వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ నెల 10లోపు 2015 పీఆర్‌సీతో కూడిన వేతనాన్ని ఒకే పద్దు ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే జీవో 577ను సవరణ చేయాలన్నారు. ధార్మిక పరిషత్ ద్వారానే అందరికీ వేతనాలు ఇవ్వాలన్నారు. జీవోను అమలుపరచడంలో దేవాదాయశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తీవ్రస్థాయిలో ఆరోపించారు. అధికారుల అలసత్వం వల్ల రాష్ట్రంలోని అర్చక ఉద్యోగులందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణం జీవోను అమలు చేయాలని వరంగల్ జిల్లా జేఏసీ కన్వీనర్ డీవీఆర్ శర్మ డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా జేఏసీ నేత దాములూరి వీరభద్రశర్మ, తోటకూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేవాదాయ శాఖాధికారులు ముఖ్యమంత్రి ఇచ్చిన జీవోను అమలు చేయకపోతే ఎవరి జీవోలను అమలు చేస్తారని ప్రశ్నించారు. 'దేవుడు వరమిచ్చినా పూజారి వరం ఇవ్వని' సామెతగా తమ బతుకులు ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తాము చేపట్టే ఆందోళనకు దేవాదాయశాఖ అధికారులే బాధ్యత వహించాలాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వానికి తాము వ్యతిరేకం కాదని, ముఖ్యమంత్రి ఇచ్చిన జీవోను అమలు చేయకపోవడం వల్లనే తాము ఆందోళన చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. జేఏసీ నేతలు ఎస్‌బీ. కృష్ణమాచారి, రామశర్మ, రామకృష్ణమాచార్యులు, కరీంనగర్ వినయ్‌కుమార్, నల్గొండ సాంబిరెడ్డి, నిజామాబాద్ వేణు, కృష్ణమాచారి హైదరాబాద్, ప్రతాప్ ఆదిలాబాద్, ఆనంద్ మహబూబ్‌నగర్, ఖమ్మం నరహరి నర్సింహాచార్యులు, మేనేజర్లు ఎస్. శ్రీనివాస్, మూర్తి, జమలాపురం వెంకటేశ్వరస్వా మి ప్రధాన అర్చకుడు శ్రీనివాసాచార్యులు, పెద్దమ్మ తల్లి ఆల యం, ఇల్లెందు కోటమైసమ్మ ఆలయం అర్చకులు జిల్లాలోని వివిధ ఆలయాల అర్చకులు పాల్గొన్నారు.

కొత్తగూడెం

పాల్వంచ - లక్ష్మీదేవిపల్లి - చుంచుపల్లి - సుజాతనగర్ - జూలూరుపాడు

సింగరేణి మహిళా ఉన్నత పాఠశాలలో సినీసంగీత విభావరి

కొత్తగూడెం సాంస్కృతికం, జనవరి 6: ఏఆర్.రహ్మాన్ జన్మదినాన్ని పురస్కరించుకుని అమృత వర్షిణి ఈవెంట్స్ ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెంలోని సింగరేణి మహిళా ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సినీ సంగీత విభావరి చప్పట్లు, కేరింతల నడుమ మార్మోగింది. హైదరాబాద్ సినీ ఆర్కెస్ట్రా ఆలపించిన పాటలతో పాఠశాల ప్రాంగణంలో ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. సాయంత్రం 7నుంచి రాత్రి 10గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో గాయకుడు అలిపిరెడ్డి ఉదయభాస్కర్ బృందం పాల్గొన్నారు.

ఏపీలో పాల్వంచ కళాకారుడికి ఘన సన్మానం



శాంతిమోహన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కేటీపీఎస్(పాల్వంచ), జనవరి6: పాల్వంచకు చెందిన సీనియర్ నృత్యాచార్యులు మరీదు శాంతిమోహన్‌కు ఆంధ్రప్రదేశ్‌లో ఘన సన్మానం జరిగింది. ఏలూరులో రెండు రోజులపాటు జాతీయ నృత్య కళాకారులు కోరాడ నరసింహారావు దశమ వర్ధంతిని పురస్కరించుకొని వైఎంహెచ్ఎ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా 70 సంవత్సరాల వయస్సులోనూ శాంతిమోహన్ నృత్యం చేయటంతో ఆయనను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నిర్వాహకులు వేణుగోపాల్ యునాని కేవీ సత్యనారాయణ, బాలవెంకట రమేష్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

కరివారిగూడేనికి ఆ పేరు ఎలా వచ్చిందంటే..

నాటి కొమ్ముగూడెంలోని భాగమే నేటి కరివారిగూడెం



కరివారిగూడెం గ్రామం వ్యూ



జూలూరుపాడు, జనవరి 6: ఒక గ్రామం పేరు పుట్టుకకు చారిత్రక నేపథ్యం తప్పనిసరిగా ఉంటుంది. కాలక్రమంలో మొదట పెట్టబడిన పేరు ప్రజల సౌలభ్యం కోసం వాడుకలోకి తెచ్చిన పేరే స్థిరపడుతుంది. అదేవిధంగా ఏర్పడింది కరివారిగూడెం గ్రామం. ఈ పేరుతో స్థిర పడడానికి అనేక మార్పులకు లోనైంది. ఒక గ్రామంలో అం తర్భాగంగా ఉన్న కొంతమంది ప్రజలు తమ అవసరాల కోసం అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసుకొని నివాసాలను ఏర్పరచు కోవడం సహజంగా జరిగే ప్రక్రియ. ప్రస్తుతం జూలూరుపాడు మండలంలో పంచాయతీగా పిలువబడుతున్న కరివారిగూడేనికి 78 ఏళ్లచారిత్రక నేపథ్యం ఉంది. అప్పట్లో కొమ్ముగూడెం గ్రామంలో నివసిస్తున్న సమయంలో శివారులో సింగభూ పాలెం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు జరుగు తున్న దశలో దానికి సమీపంగా ఉన్న కొంద రు ప్రజలు ఆ గ్రామాన్ని వీడి మరో చోట నివాసాలు ఏర్పరుచుకోవడానికి సిద్ధపడ్డారు. ఈ క్రమంలో కొందరు పెద్దలు సమీపంలో అటవీ ప్రాంతంలోకి ప్రవేశించి గ్రామ ఏర్పాటుకు స్థల అన్వేషణ చేయడం జరిగింది.

గ్రామ ఏర్పాటుకు చారిత్రక నేపథ్యం..

గ్రామ నిర్మాణం కోసం ఆనాటి పెద్దలు, సుబ్రహ్మణ్యం అనే సిద్ధాంతి అనే వారు కలిసి అటవీ ప్రాంతంలో కలయ తిరుగుతున్న సమయంలో ఒక జలాశయం కన్పించింది. ఇది ప్రజల నివాసానికి అనువైన స్థలం అని భావించారు. అదే సమయంలో నల్లజాతి జంతువులు కొన్ని జలాశయం వద్దకు గుంపులు, గుంపులుగా రావడం, దట్టంగా మబ్బులు కమ్మి ఆ ప్రాంతమంతా చీకటి అలుముకుంది. ఇది చూసిన సిద్ధాంతి కర్రి ప్రాంతమని గుర్తించి కరివారిగూడెం గ్రామంగా నామకరణం చేసి గ్రామ నిర్మాణా నికి శంకుస్థాపన చేశారు. చివరకు ఆ పేరు మీద గ్రామం ఏర్పాటుచేయడం విశేషం. రెవెన్యూ రికార్డులలో కూడా ఇదే పేరు మీద గ్రామాన్ని గుర్తించారు.

వృద్ధాశ్రమానికి బియ్యం, దుప్పట్లు పంపిణీచేసిన డీఎస్పీ



బియ్యం అందజేస్తున్న డీఎస్పీ

లక్ష్మీదేవిపల్లి, జనవరి 6: చాతకొండ పంచామతీ లోని అనాథ వృద్ధాశ్రమానికి పోలీసులు శనివారం తమవంతు సాయం అందించారు. డీఎస్పీ ఎస్ఎం అలీ, లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమేష్ క్వింటా బియ్యం, దుప్పట్లను పంపిణీచేసి తమలోని ఔదార్యాన్ని చాటుకున్నారు. తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవమని, వారిని వృద్ధాప్యంలో కష్ట పెట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యతవారి పిల్లలదేనన్నారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యంచేసి ఇబ్బందులకు గురిచేస్తే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పేద వృద్ధులకు తమకు చేతనైనంత సహాయం చేయడం అందరూ బాధ్యతగా స్వీకరించాలన్నారు.

వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలి

మాదిగ మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు పాలభారతి



మాట్లాడుతున్న పాలభారతి

లక్ష్మీదేవిపల్లి, జనవరి 6: ఎస్సీవర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్దత కల్పించాలని తెలంగాణ మాదిగ మహిళా జేఏసీ జిల్లా అధ్యక్షురాలు పాలభారతి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని 6వ వార్డులో జరిగిన జేఏసీ మహిళా కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీఇచ్చిన బీజేపీ ప్రభుత్వం 42నెలలు గడిచినా ఎన్నిక వాగ్దానాన్ని విస్మరించి మాదిగలను మోసం చేశారని ధ్వజమెత్తారు. ఈనెల 8, 9, 10తేదీల్లో జిల్లా కేంద్రాల్లో ధర్నాచౌక్ వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి కవిత, ఎ.సరోజ, గనిపాక నాగమణి, పోచమ్మ, స్రవంతి పాల్గొన్నారు.

ఎముకల దృఢత్వ పరీక్షలకు విశేష స్పందన



మాట్లాడుతున్న రోటరీక్లబ్ కార్యదర్శి చలపతిరావు

కొత్తగూడెం సాంస్కృతికం, జనవరి 6: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రైటర్ బస్తీలోని రోటరీక్లబ్ ప్రాంగణంలో గత రెండు రోజులుగా నిర్వహించిన ఎముకల ధృఢత్వ పరీక్షల శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి కొత్తగూడెం పట్టణం, వివిధ మండలాల నుంచి 381మంది హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఎముకల ధృడత్వానికి తీసుకోవల్సిన జాగ్రత్తలను వారికి వివరించారు. ఎముకల ధృఢత్వ పరీక్షకు రూ.2వేల వ్యయం అవుతుంది. రోటరీ క్లబ్ నిర్వహించిన ఈ ఉచితశిబిరం వల్ల సుమారు రూ.7.50లక్షలు నిరుపేదలకు లబ్దిచేకూరందని రోటరీ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శిలు కోటేశ్వరరావు, రామనేని చలపతిరావులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహాయసహాకారాలు అందించిన మేయర్ ఆర్గానిక్ వారికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఎంసీఏ
- పూర్ణ: ఏ పిల్లగాడ..
- పరమేశ్వరి: ఒక్కక్షణం
- విశ్వరూప: టూ కంట్రీస్
- మహేశ్వరి: హలో

పాల్వంచ

- వెంకటేశ్వర ఎంసీఏ
- వేణుగోపాల్ ఒక్కక్షణం..
- శాంతి టూ కంట్రీస్

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్దన్ 8008553195
శనివారం డ్యూటీ డాక్టర్
అనూష

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 5న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి 12 న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలో, రూపాయల్లో..

టమోట-15,పచ్చిమిర్చి-30,వంకాయ-20, బెండకాయ-35, కాకరకాయ-40,బోడ కాకరకాయ-60, బీరకాయ-50, దొండకాయ-30, చిక్కుళ్ల కాయలు-50, దోసకాయ-25, మసాల వంకాయ- 25, సోరకాయ ఒకటి రూ.15, పొట్లకాయ ఒక్కటి రూ.15, క్యాబేజీ-40, ఉల్లిగడ్డలు (రైతుబజారులో) రూ. 50, గోరుచిక్కుళ్లు - 35, చామగడ్డ-50, అలుగడ్డ- 20, క్యారెట్ - 60, క్యాప్సికమ్-70, తెల్ల వంకాయ-30,కంచ కాకర రూ.50, తోటకూర-5, కోతిమీర, పుదినాకట్ట ఒక్కటి10,పాలకూరకట్ట-5,చుక్కకూరకట్ట -5,బచ్చల కూరకట్ట-5,అరటికాయ-8

ఫ్రెండ్లీ క్రికెట్ విజేత బార్ అసోసియేషన్ జట్టు



విజేత జట్టు బార్ అసోసియేషన్ క్రీడాకారులు

రన్నరప్ ట్రోఫీని అందుకుంటున్న ప్రింట్ మీడియా జట్టు



రన్నరప్‌గా నిలిచిన ప్రింట్ మీడియా క్రీడాకారులు

పోస్టాఫీస్ సెంటర్, జనవరి 6: కొత్తగూడెంలో ఎప్పడూ ప్రజాసమస్యలతో ఉంటూ ఉపశమనం పొందేందుకు ఆడిన తొలి స్నేహపూర్వక క్రికెట్‌ట్రోఫీ విజేతగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది. శనివారం స్థానిక ప్రకాశంస్టేడియంలో అంతర్జాతీయ మ్యాచ్‌లను తలపించే విధంగా ఆసక్తిగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ప్రింట్ మీడియా జట్టుపై 18 పరుగుల తేడాతో విజేతగా నిలిచింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బార్ అసోసియేషన్ జట్టు నిర్ణీత 12 ఓవర్లకు 113 పరుగులు చేసి 6 వికెట్లు నష్టపోయి భారీ స్కోర్‌ను నమోదు చేసింది. ఆ జట్టు బ్యాటింగ్‌లో చిన్ని కృష్ణ 24, నాగరాజు 17, హరి 27 పరుగులు చేశారు. ప్రింట్ మీడియా నుంచి బౌలింగ్ చేసిన శంకర్ 17 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు, కుమారు 15 పరుగులిచ్చి 2 వికెట్లు సాధించారు. అనంతరం టోర్నీలోనే అత్యధిక పరుగులు 114 విజయలక్ష్యంతో బ్యాటింగ్ దిగిన ప్రింట్ మీడియా జట్టు నిర్ణీత 12 ఓవర్లకు 95 పరుగులు చేసి 7 వికెట్లు నష్టపోయింది. ఆ జట్టులో ప్రవీణ్ 24 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన వాడుగా నిలిచాడు. వారికి సహకారం అందించడంలో మిగతా వారు విఫలమాయ్యరు. బార్ అసోసియేషన్ బౌలింగ్‌లో రమేష్ 13 పరుగులు ఇచ్చి 2 వికెట్లు, రామారావు 18 పరుగులు ఇచ్చి 2 వికెట్లు సాధించారు. ఈ స్నేహపూర్వక క్రికెట్ ట్రోఫీని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సభ్యుడు (హెచ్‌సిఏ), ఉమ్మడి జిల్లాల క్రికెట్ కార్యదర్శి చేకూరి వెంకట్ పర్యవేక్షణలో జరిగింది. ఒకేరోజు మూడు మ్యాచ్‌లు నిర్వహించగా తొలిమ్యాచ్‌లో ఎలక్ట్రానిక్ మీడియా వర్సెస్ బార్ అసోసియేషన్ మధ్య జరుగుగా బార్ అసోసియేషన్ జట్టు గెలుపొంది ఫైనల్‌కు చేరింది. రెండవ మ్యాచ్ ప్రింట్ మీడియా వర్సెస్ జ్యూడిషియల్ డిపార్ట్‌మెంట్‌కు మధ్య జరుగగా ప్రింట్ మీడియా గెలుపొంది ఫైనల్‌కు చేరింది. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జమలేశ్వరరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి విజయసారధిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జివికె.మనోహర్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంప్రసాద్, ఆంధ్రభూమి, నమస్తే తెలంగాణ, సాక్షి, వార్త, ఆంధ్రప్రభ, విశాలాంధ్ర జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కల్లోజి శ్రీనివాస్, లోగాని శ్రీనివాస్, భద్రారెడ్డి, ఆనంద్, కె.వెంకటేశ్వర్లు, వాహెద్, సీనియర్ పాత్రికేయులు మోటమర్రి రామకృష్ణ, జునుమాల రమేష్ పాల్గొన్నారు.

కొత్తగూడెం
పాల్వంచ - లక్ష్మీదేవిపల్లి - చుంచుపల్లి - సుజాతనగర్ - జూలూరుపాడు

327 క్యాలెండర్ ఆవిష్కరణ

కేటీపీఎస్(పాల్వంచ), జనవరి 6: తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (327) నూతన సంవత్సర క్యాలెండర్ ను టీఎస్ జెన్‌కో ప్రాజెక్టు డైరెక్టర్ సీ రాధాకృష్ణ శనివారం ఆవిష్కరించారు. కేటీపీఎస్ టీఎస్ జెన్‌కో అతిథిగృహంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో యూనియన్ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాదం రామకృష్ణారావు, జెన్‌కో సెక్రెటరీ ఎండీ మజీద్, వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం రవిబాబు, డిప్యూటీ కార్యదర్శి బంగారు సాంబమూర్తి, జాలె కరుణాకర్‌రెడ్డి, మల్లెల వీరనారాయణ, మహీందర్, ఆర్ శ్రీను, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదం జరిగితే బాధ్యులెవరు..?

ఫెన్సింగ్ లేకుండా ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు
ఏళ్లతరబడి చోద్యం చూస్తున్న అధికారులు

సుజాతనగర్, జనవరి 6: సుజాతనగర్ మండలంలో కోమటిపల్లి గ్రామం సమీపంలో రోడ్డు చెంతనే ట్రాన్స్‌ఫారం ఏర్పాటు చేశారు విద్యుత్ అధికారులు... కానీ ట్రాన్స్‌ఫారంకు రక్షణ ఏర్పాట్లుమరిచారు. సుజాతనగర్ నుంచి సింగభూపాలెం వెళ్లే రోడ్డులో సైతం ఇలానే ఉంది. సింగభూపాలెం చెరువు కుడికాల్వ వద్ద ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫారంకు రక్షణ చర్యలు లేవు. కోమటిపల్లి గ్రామం వద్ద రైతులు అవసరార్థం ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫారం హడావిడిగా విద్యుత్ అధికారులు ఏర్పాటు చేసి ఎలాంటి రక్షణాత్మక చర్యలు తీసుకోకుండా చర్యలు తీసుకోకుండా చేతులు దులుపుకున్నారు. గ్రామం చెంతనే ఉండటం ట్రాన్స్‌ఫారంపైకి పచ్చని చెట్లు ఎదగడం ఎలాంటి ఫెన్సింగ్ లేకపోవడంతో గ్రామ గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూగ జీవాలు, మనుషులు ప్రమాదానికి గురైతే ఎవరు బాధ్యత అని ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ అధికారులు రక్షణాత్మకంగా ఏర్పాటు చేయకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇలా సుజాతనగర్ ప్రాంతంలో రక్షణాత్మక ఏర్పాట్లు లేని ట్రాన్స్‌పారంలకు రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఇటీవల డేగలమడుగుకు చెందిన గొర్రెల కాపరి సాంబశివరావు సింగభూపాలెం చెరువు కుడి కాల్వ వద్ద రక్షణ ఏర్పాట్లు లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫారం వద్ద తృటిలో ప్రమాదం నుంచి బయటి నుంచి ప్రాణాలు దక్కించుకున్నాడు.


కోమటిపల్లిలో రోడ్డు పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫారం


సింగభూపాలెం వెళ్లేదారిలోని ట్రాన్స్‌ఫార్మర్ దుస్థితి

ట్రాన్స్‌ఫారం వద్ద రక్షణ చర్యలు చేపట్టాలి :
● రాంబాబు, కోమటిపల్లి

రైతుల అవసరార్థం ట్రాన్స్‌ఫారం ఏర్పాటుచేసిన కోమటి పల్లి ట్రాన్స్‌ఫారం వద్ద రక్షణ ఏర్పాట్లు చేయకుండానే విద్యుత్ అధికారులు వదిలేశారు. ప్రమాదం ప్రాణాలు ముప్పువాటిల్లే పరిస్థితి ఉంది. దారి వెంట ట్రాన్స్‌ఫారం ఉండటం వల్ల మూగ జీవాలు విద్యుత్ షాక్‌బారీన పడే అవకాశ ముంది. తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫారాల రక్షణ చర్యలు చేపట్టాలి.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో స్థానం సాధించాలి

ఐబీ సంస్థాగత బాధ్యులు సుజాత


మాట్లాడుతున్న సుజాత

పాల్వంచ టౌన్, జనవరి 6: ఈఏడాది స్వచ్ఛ సర్వేక్షణ్ ద్వారా చేపట్టబోయే తనిఖీల్లో స్వచ్ఛతలో పట్టణాన్ని నిలిపి స్వచ్ఛ సర్వేక్షణ్ లో స్థానం సాధించాలని ఐబీ సంస్థాగత నిర్మాణ నిపుణురాలు సుజాత పిలుపు నిచ్చారు. శనివారం మెప్మా సమావేశ మందిరంలో మెప్మా గ్రూపుల అధ్యక్ష, కార్యదర్శులు, ఆర్పీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రతి ఆర్పీ మెప్మా బాధ్యులు తమ తమ పరిధిలోని వార్డులు ప్రాంతాల్లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరణ చేసేందుకు కృషిచేయాలన్నారు. అదేవిధంగా తమ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగించేలా కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే ఓడీఎఫ్ పట్టణంగా ప్రకటించినందువల్ల పూర్తి అమలు బాధ్యతలను చేపట్టాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మునిసిపల్ కార్మిక సిబ్బందికి అందజేసేవిధంగా ప్రజలను చైతన్యపర్చాలన్నారు. అనంతరం మెప్మా సభ్యులతో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీవో వీఎస్. వరప్రసాద్, డీఈ జయదేవ్, ఏఈ కందుల రాజేష్, సీఓ ఉపేందర్, బుజ్జి, సుగుణ, శానిటేషన్ ఎస్ఓ శ్రీను, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో అంతర్గత మూల్యాంకన తీరు పరిశీలన

జూలూరుపాడు, జనవరి 6: మండలంలోని జూలూరుపాడు, పడమటనర్సాపురం ఉన్నత పాఠశాలలతో పాటు, కేజీవీబీ పాఠశాలను శనివారం మండల మానేటరింగ్ బృందం సందర్శించింది. ఈ సంద ర్భంగా ఆయా పాఠశాలలో విద్యార్థుల అంతర్గత మార్కుల విషయంలో మూల్యాంకనం జరిగిన తీరుపై తరగతుల వారీగా తనిఖీలు బృంద సభ్యులు నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థులకు సంబంధించిన ప్రాజెక్ట్ వర్కులను తనిఖీచేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మానేటరింగ్ బృందం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ 10వ తరగతిలో ఈ ఏడాది మెరుగైన ఫలితా ల సాధన కోసం కృషిచేయాలని కోరారు. విద్యార్థులకు ఎఫ్ఎ-1, ఎఫ్ఎ-2, ఎఫ్ఎ- 3, ఎఫ్ఎ-4, ఎస్ఎ-1 పరీక్షల్లో కెటాయించిన మార్కులను పరిశీలించేం దుకే మానేటరింగ్ బృందం పాఠశాలలను సందర్శించిందన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను పెంపొందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జెట్టి రాంబాబు, బృందం సభ్యులు జహంగీర్ షరీఫ్, బాలకృష్ణ, శర్మ, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.


ఉన్నత పాఠశాలలో నోట్ పుస్తకాలను పరిశీలిస్తున్న బృందం సభ్యులు

ఏఐటీయూసీ నుంచి దుర్గా అశోక్ బహిష్కరణ

యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పోటు ప్రసాద్ వెల్లడి


మాట్లాడుతున్న నాయకులు

కేటీపీఎస్(పాల్వంచ), జనవరి6:
ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ ఎలక్ట్రిసిటీ స్టాఫ్అండ్ వర్కర్స్ యూనియన్ (హెచ్-64) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాతాడి దుర్గాఅశోక్‌ను యూనియన్ నుంచి బహిష్కరిస్తున్నట్టు ఆసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోటు ప్రసాద్ తెలిపారు. పాల్వంచలోని కేటీపీఎస్ యూనియన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా యూనియన్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న అశోక్‌ను అనేకసార్లు హెచ్చరించినా పద్ధతి మార్చుకోలేదని దీనికి తోడు టీఆర్ఎస్ భ్రమలో పడి యూనియన్‌కు ద్రోహం చేసేందుకు కుట్ర పన్నుతున్నందున యూనియన్‌నుంచి బహిష్కరిస్తున్నట్టు పేర్కొన్నారు. తెలంగాణ జెన్‌కోలో ఏఐటీయూసీ అనుబంధంగా అనేక పోరాటాలు చేసామని అనేక కార్మికసమస్యలు పరిష్కరించుకున్నామని గుర్తుచేశారు. కేటీపీఎస్‌లో యూనియన్ సభ్యులు ఎటువంటి ఆందోళనకు గురికావల్సిన అవసరం లేదని ఉద్యమ ద్రోహులకు గుణపాఠం తప్పదని, ఏఐటీ యూసీ అనేక ఆటుపోట్లను తట్టుకొని నిలబడిందని అన్నారు

రాష్ట్ర మహాసభలకు తరలిన కేటీపీఎస్ బీసీ ఉద్యోగ నేతలు

కేటీపీఎస్(పాల్వంచ),జనవరి6:
హైదరాబాద్‌లో జరుగుతున్న బీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభలకు పాల్వంచలోని కేటీపీఎస్ నుంచి బీసీ ఉద్యోగులు పెద్దఎత్తున తరలివెళ్ళారు.జెన్‌కో బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొమరవెల్లి రవీందర్ నేతృత్వం లో కేటీపీఎస్ ఓఅండ్ఎం లైజన్ ఆఫీసర్ ఆడెపు రమాకాంత్, శ్రీకాంత్, గంటా సత్యనారాయణ, దొంతరబోయిన హరికృష్ణ, ఫణికుమార్, ప్రేంలు ఉన్నారు. అక్కడ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యను కలిసి విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.

పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

ప్రజలకు మునిసిపల్ ఇనఖచార్జ్ కమిషనర్ షఫిఉల్లా విజ్ఞప్తి

పాల్వంచ టౌన్, జనవరి 6: మునిసిపాలిటీకి చెల్లించాల్సిన ఆస్తి పన్ను బకాయిలను వెంటనే చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ఇన్‌చార్జ్ కమిషనర్ ఎండీ. సఫీఉల్లా శనివారం కోరారు. 2017-18 ఆర్థిక సంవత్సర పన్నుల వసూళ్ల లక్ష్యం 14,599 నివాస గృహాల ద్వారా రూ. 3.55కోట్లు కాగా అందులో డిసెంబర్ 2017 చివరి నాటికీ సుమారు కోటి రూపాయలు వసూళ్లను చేపట్టినట్టు తెలిపారు. వాటిలో పాతబకాయిలు రూ.74.50లక్షలు కాగా, ప్రస్తుత బకాయి రూ.2.81కోట్లుగా ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలకు చెందిన 2,686, ఆస్తి పన్నుల్లో పాత బకాయి రూ.1.68కోట్లు కాగా ప్రస్తుత సంవత్సర బకాయి రూ.1.26కోట్లు మొత్తంగా రూ.2.94కోట్లు వసూళ్లు చేయాల్సి ఉండగా, అందులో రూ.52లక్షలు వసూళ్లు జరిగాయన్నారు. ప్రైవేట్ ఆస్తి పన్నుల వసూళ్లలో ఇప్పటికీ 28శాతం వసూలు చేయగా, ప్రభుత్వ పన్నులు 18 శాతం వసూలైనట్లు పేర్కొన్నారు. పోటీ ప్రైవేట్ పన్ను బకాయిలు రూ. 2.55కోట్లు, రావాల్సింది. ప్రభుత్వ పన్నుబకాయిలు రూ.2.42 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. పన్నులను మార్చి 31తేదీలోపు చెల్లించాల్సి ఉంది. పట్టణ ప్రజలు ఆస్తి పన్ను బకాయిలను గడువులోపు చెల్లించి సహకరించాల్సిందిగా కోరారు.


పాల్వంచ మునిసిపల్ కార్యాలయం

యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా మహేష్



ఇల్లెందుటౌన్, జనవరి6: యూత్ కాంగ్రెస్ ఇల్లెందు పట్టణ అధ్యక్షుడిగా సాంబమహేష్ యాదవ్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనిల్‌కుమార్ యాదవ్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. మహేశ్‌యాదవ్ మాట్లాడుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొరిక సాయిశంకర్ కృషితో యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తానన్నారు. మహేష్ నియామకం పట్ల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే. జానీ, యాకూబ్‌పాషా, కో ఆర్డినేటర్ ఎండీ. తాజ్‌బాబా హర్షం వెలిబుచ్చారు.

వద్దన్నా.. మద్యం సరఫరా చేస్తున్నారు

- ఎక్సైజ్ అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు
- వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం
- అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని అసంతృప్తి

తమ గ్రామానికి తాగునీరు అందడం కష్టమని.. అదే మద్యం అయితే.. ఏరులై పారుతుందని ప్రజాప్రతిధులు ఆగ్రహం వ్యక్తంచేశారు. మద్యంతో తమ కుటుంబాలు నాశనమయ్యాయని.. ఆ మహమ్మారిని నిషేధించడానికి గ్రామస్థులమంతా ఐక్యంగా ఉద్యమిస్తుంటే.. మద్యం ఎలా సరఫరా చేస్తారంటూ.. పలు గ్రామాల ప్రజాప్రతినిధులు మండల సర్వసభ్య సమావేశంలో ఆగ్రహం వ్యక్తంచేశారు. మద్యం నిషేధానికి కృషిచేసేది పోయి.. ఎలా.. ప్రోత్సహిస్తారంటూ.. ఎక్సైజ్ అధికారులను నిలదీశారు. శనివారం ఇల్లెందు మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా కొనసాగింది.



ఎక్సైజ్ ఎస్ఐ లలితపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న సభ్యులు



హాజరైన ప్రజాప్రతినిధులు

ఇల్లెందురూరల్, జనవరి6: ఇల్లెందు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షురాలు మూడ్ సరస్వతి అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రామాల్లో మద్యం ఏరులైపారుతోందని, ఎక్సైజ్ అధికారులు ముడుపులు తీసుకొని విచ్చలవిడిగా మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తున్నారంటూ.. ప్రజాప్రతినిధులు ఎక్సైజ్ ఎస్ఐ లలితపై ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము మద్యం నిషేధానికి తీర్మానం చేసుకున్నామని.. అయినా.. ఆటోల ద్వారా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారని ధ్వజమెత్తారు.

తీర్మానం చేసుకున్నా.. సరఫరానా?

మద్యం నిషేధించాలని మాణిక్యారం, లచ్చగూడెం, మర్రిగూడెం.. తదితర గ్రామాలు తీర్మానం చేసుకున్నాయని.. అయినా.. ఎక్సైజ్ అధికారులే మద్యం అమ్మకాలను ప్రోత్సహిస్తూ ఊరూరా బెల్ట్‌షాపులను నడిపిస్తూ మద్యం వ్యాపారులకు కొమ్ముకాస్తున్నారని ప్రజాప్రతినిధులంతా ముక్తకంఠంతో ఖండించారు. ప్రశ్నించిన సర్పంచ్‌లను సైతం ఎక్సైజ్ అధికారులు అవమానపరుస్తున్నారని సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు నిలదీశారు.

ప్రొటోకాల్ పాటించడం లేదు..

గొర్రెల యూనిట్ల పంపిణీలో ప్రజాప్రతినిధులకు సమాచారం ఎందుకు ఇవ్వడంలేదని పశుసంవర్ధకశాఖ అధికారులను ప్రశ్నించారు. ప్రోటోకాల్ పాటించకుండా అధికారులు వ్యవహరించడం సరికాదన్నారు. మిషన్‌కాకతీయ పనులను పూర్తిచేయాలని, మండలంలో అనేక చెరువుల్లో నేటికి కాకతీయ పనులు పూర్తికాకుండా అసంపూర్తిగా వదిలేశారని ఆగ్రహించారు.

భూ సర్వేలో పారదర్శకత ఏదీ..

భూ సర్వేల్లో రెవెన్యూ అధికారులు పారదర్శకత పాటించలేదని పూర్తిస్థాయి సర్వే చేయకుం డా తూతూ మంత్రంగా కొనసాగించారని ప్రజాప్రతినిధులు గళమెత్తారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా రికార్డుల ప్రకారమే భూముల సర్వే చేపట్టారని పేర్కొన్నారు. అనేక గ్రామాల్లో దోమలతో విషజ్వరాలు సోకుతున్న నేటికీ వైద్యఆరోగ్య శాఖాధికారులు దోమ తెరలను పంపిణీ చేయలేదన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా పనులుచేసిన ఏడాది దాటుతున్న నేటి వరకు బిల్లులు ఇవ్వలేకపోయారని పలువురు ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిన నేటివరకు బిల్లులు ఇవ్వకపోవడంతో అనేక లబ్దిదారులు అవస్థలు పడుతున్నారని జడ్పీటీసీ సభ్యురాలు చంద్ర అరుణ తెలిపారు. వ్యవసాయం, విద్యా, విద్యుత్, పంచాయతీ, అటవీ, ఐసీడీఎస్ తదితర శాఖల పనితీరుపై అధికారులను ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఎండీ. జాఫర్‌ఖాన్, తహసీల్దార్ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కీర్తిస్వప్న, ఈవోపీఆర్‌డీ కనకదుర్గ వివిధ శాఖల అధికారులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు.

ప్రతీపౌరుడు యూనిఫాం లేని పోలీసే

- డీఎస్పీ ప్రకాశరావు



మాట్లాడుతున్న ప్రకాశరావు

ఇల్లెందు, జనవరి6: సమాజాన్ని కాపాడే బాధ్యత పోలీసులతోపాటు అన్ని వర్గాల ప్రజలపై ఉందని.. పౌరులందరూ యూనిఫాం లేని పోలీసులని ఇల్లెందు డీఎస్పీ జీ. ప్రకాశ్‌రావు పేర్కొన్నారు. శనివారం ఇల్లెందు మండలం కొమరారం గ్రామంలో ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా శాంతికమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎస్పీ ప్రకాశ్‌రావు మాట్లాడుతూ ప్రజలు కట్టే పన్నులతోనే పోలీసులకు వేతనాలు చెల్లిస్తున్నారని, మా పోలీసుశాఖ యావత్తు ప్రజల రక్షణే ప్రథమ కర్తవ్యంగా కృషి చేయాల్సివుంటుందని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామానికి యువకులను గ్రామ పోలీసులుగా నియమించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గుండాల సీఐ టీ. గోపి, కొమరారం ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గంగిరెద్దుల ఆటకు ఆటంకం లేదు

సంక్రాంతి పర్వదినం సందర్భంగా గంగిరెద్దులను ఆడించడం సంప్రాదాయమని, స్వేచ్ఛగా ఆడించుకోవచ్చని సీఐ సాదుల సారంగపాణి పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన ప్రతికా ప్రకటనలో గంగిరెద్దుల ఆటలకు పోలీస్‌శాఖ ఎలాంటి ఆటంకాలు కలిగించదని స్పష్టం చేశారు.

నిరుద్యోగులకు అవగాహన

టేకులపల్లి, జనవరి6: ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడానికి యువత కష్టపడి చదవాలని బోడు, టేకులపల్లి ఇన్‌చార్జి ఎస్ఐ అరుకుల అనిల్ సూచించారు. మండలంలోని పెట్రాంచెల్క స్టేజిలో శనివారం యువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులఆశయాలను సాధించాలన్నారు.

క్రమబద్ధీకరణకు దరఖాస్తుల స్వీకరణ

- 16వతేదీ నుంచి ప్రారంభం
- వార్డుల వారీగా షెడ్యూల్ విడుదల



ఇల్లెందు పట్టణం

ఇల్లెందు,జనవరి4: ఇల్లెందు పట్టణంలో ప్రజలు సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న ఇళ్ల స్థలాల, ఆస్తుల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం షెడ్యూల్ జారీచేసింది. తెలంగాణ ప్రభుత్వం జీవోఎంఎస్ నెం. 171 ద్వారా పట్టణంలోని సర్వే నెంబర్లు 537 మరియు 609 స్థలాల్లో క్రమబద్ధీకరణకు ఈ నెల 16 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు యజమానుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించారు. ఈ మేరకు గురువారం కొత్తగూడెంలో జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీహన్మంతు నిర్వహించిన అధికారిక సమావేశంలో షెడ్యూల్ ఖరారు చేశారు. ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటలవరకు వార్డుల వారీగా క్రమబద్ధీకరణకు సంబంధించిన దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారు.

‘జ్ఞాన సమాజమే స్వేరోస్ లక్ష్యం’



నియామక పత్రాలు అందజేస్తున్న దృశ్యం

ఇల్లెందుటౌన్,జనవరి6: జ్ఞాన సమాజం నిర్మాణమే స్వేరోస్ లక్ష్యమని జిల్లా అధ్యక్షురాలు వసంత, మహిళా కార్యదర్శి నవ్య, ప్రధాన కార్యదర్శి ఎం. రామారావు పేర్కొన్నారు. శనివారం ఇల్లెందులో స్వేరోస్ అవగాహన సదస్సు నిర్వహించారు. అంబేడ్కర్ ఆశయాలు, లక్ష్యాలకనుగుణంగా డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ స్థాపించిన స్వేరోస్ గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడం అభినందనీయమన్నారు. అనంతరం నియోజకవర్గ మహిళా, పురుషుల కమిటీని నియమించారు. పురుషుల కమిటీ అధ్యక్షుడిగా మెంతన ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా బాలకృష్ణ మహిళా విభాగం అధ్యక్షురాలిగా జ్యోతి ప్రధాన కార్యదర్శి అనసూర్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంబాల రవి, సీహెచ్. వీరయ్య, మధు, శేషు తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి నాలుగు జిల్లాలస్థాయి వాలీబాల్ పోటీలు

ఇల్లెందురూరల్,జనవరి6: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని కొల్లాపురం గ్రామంలో ఈ నెల 12 నుంచి నాలుగు జిల్లాలస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు యంగ్‌స్టార్ యూత్ చీమల చలపతి, ఆదినారాయణ,సుదర్శన్, మల్లేష్, అశోక్‌లు తెలిపారు. గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతి రూ. 14వేలు, ద్వితీయ రూ. 12వేలు, తృతీయ రూ. 10వేలు, కన్సోలేషన్ బహుమతులు రూ. 8వేలు నగదు బహుమతి అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు 7702889013 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఈ స్థలం ఎవరిది ?

తమదేనంటూ.. ఇరువురు ఫ్లెక్సీ ఏర్పాటు



స్థలంలో బ్యానర్ కట్టిన దృశ్యం

ఇల్లెందుటౌన్,జనవరి6: ఇల్లెందు పట్టణంలోని బుగ్గవాగు సెంటర్‌లోని జోడు పంపుల వద్ద స్థలం తమదంటూ.. ఇరువురు వ్యక్తులు బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. అంతకుముందే ఇదే స్థలంలో ఇంటి నిర్మాణానికి మరో వ్యక్తి చదునుచేసి ముగ్గును పోశారు. 609 సర్వే నెంబర్‌లోగల ఈ భూమిలో గతంలో మునిసిపాలిటీ ఆధ్వర్యంలో రెండు షాపింగ్ కాంప్లెక్స్ గదులు, నీటి ట్యాంక్ (జోడుపంపులు) ఉండేవి. రోడ్డు విస్తరణలో వాటిని తీసివేశారు. సుమారు 15 సంవత్సరాలుగా ఈ స్థలం ఖాళీగానే ఉంది. జోడు పంపుల స్థానంలో మునిసిపాలిటీ తాగునీటి ట్యాంకును ఏర్పాటు చేసి దాహన్ని తీరుస్తోంది.

గతంలో ప్రభుత్వ భూమేనా?

ఈ స్థలం 609 సర్వే నెంబర్‌లో ఉన్న భూములన్నీ ప్రభుత్వ స్థలాలే. గతంలో సింగరేణి లీజులో ఈ భూములు ఉన్నాయి. స్థలం తమదంటూ పట్టణంలోని 6వ వార్డుకు చెందిన మట్టయ్యకు సంబంధించిన వారసులు ఫ్లెక్సీను ఏర్పాటు చేశారు. ఇదే భూమిని మట్టయ్య వద్ద గతంలో కొనుగోలు చేశామని.. పట్టాలు కూడా ఉన్నాయంటూ మరికొందరు ఇటీవల మునిసిపాలిటీకి ఆన్‌లైన్‌లో ఇంటి నిర్మాణం అనుమతి కోసం దరకాస్తు చేసుకున్నారు.

స్థలం ప్రభుత్వానిదా? ఇతరులదా..? అంటూ పలువురు చర్చించుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు స్పందించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా.. మునిసిపాలిటీ, రెవెన్యూ అధికారులు స్పందించి ఈ స్థలం ఎవరిదో నిర్ధారణ చేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

ఇల్లెందు సినిమాలు

కళాంజలి	- ఎంసీఏ
లలిత్ కళామందిర్	- టెన్
శ్రీ సీతారామ	- ఒక్కక్షణం

సారా తయారీదారులపై బైండోవర్ కేసులు

టేకులపల్లి, జనవరి 6: మండలంలో సారా తయారు చేస్తున్న పలువురిని ఇల్లెందు ఎక్సైజ్ అధికారులు శనివారం బైండోవర్ కేసులు నమోదు చేసి స్థానిక తహసీల్దార్ అంజంరాజు ఎదుట హాజరుపరచారు. మండలంలోని రాజుతండాకు చెందిన బానోతు రవి, బొమ్మనపల్లికి చెందిన గుగులోతు లక్ష్మిను హాజరుపరచినట్టు ఇల్లెందు సీఐ రాజశేఖర్ తెలిపారు.